బొబ్బిలి యుద్ధము

తణుకు, 1915

Record no. 451

Bobbili Yuddhamu

Taṇuku, 1915

Record no. 451

Bibliographic Record Target

బొబ్బిలి యుద్ధము.- తణుకు : శ్రీ సౌదామినీముద్రాక్షరశాల, 1915.
ii, 69 p. ;19 cm.
Record no. 451

Bobbili Yuddhamu.- Taṇuku : Śrī Saudāminīmudrākṣaraśāla, 1915.
ii, 69 p. ;19 cm.
Record no. 451

·dhra Bala Saraswati Series I.

EDITED BY

N Krishna Rau, B A L T

బొబ్బిలి యుద్ధము.

గణుకు.

సౌదామినీ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది

1915.

వెల రు [illegible]

3134

FOREWORD.

During my experience of 18 years, as a school-master, in the Andhradesa, I have often been feeling -he sad want of suitable juvenile literature in Telugu r the benefit of the pupils of the lower forms of condary schools. The approved text-books are nerally fit only for detailed reading and are so hioned that several of them could not be read out the aid of masters. The matter too is, in cases, neither varied nor interesting. The other literature that has recently come out of the press from various *Sanghams* have been translations, hat cannot be understood without the originals [illegible] adaptations with a large admixture of tech[illegible] words, whose connotations have yet to be rec[illegible] by usage. As for the style, they may be sa- to be neither modern nor classical, but they follow their own lines, which receive the approbation of neither the modernists nor the classicists.

Lately, the enterprising publishers, such as Messrs. Macmillan & Co., have brought into the market several adaptations and abstracted editions of the classic literature of the west, while, in a few cases, they have dipped into that of other lands also. They are found eminently suitable to foster a taste for healthy reading and create a love for literature, and are being devoured by children, with avidity. It is found that boys not only take kindly to them.

at make a large demand for them. They become acquainted with classic alusions, easily imbibe the matter, without much help from masters and acquire facility of expression.

This experience induced me to urge a few friends of mine to discard the unnecessary scramble for the adoption of either the classic or the modern style of composition—as if it could be got to order-- but to prepare for the benefit of the school-goi[ng] population, a series of juvenile literature, embraci[ng] all kinds of topics: travels, mythology, stories [of h]eroes of all lands etc. My friend Mr. D. V. Ra[ma] Rau has undertaken this labour of love and y[et] [l]oo[ks] for the sympathy and co-operation of a few ... lovers of the Andhra boys. With the appreciation of the public, he hopes to do some thing useful in this direction. Expecting to realise his cherished desire of making the venture a success, he ushers in the first of the series and solicits the favour of suggestions for its improvement, from scholars interested in the growth and spread of Telugu language and literature.

The mere suggestion for originating the series has become responsible for the Foreword appearing in my name, as the general editor, while, being a stranger to the Telugu Literature, I hold no other responsibility. I echo however the necessity for cooperation and sympathy in the matter.

V. N. KRISHNA RAU,
General Editor.

బొబ్బిలియుద్ధము

మొదటి ప్రకరణము.

———:o:———

శ్రీ

మనకథ కాసి యాఖండమందలి భరతఖండము ప్రథానరంగము. భరతఖండమునఁ దొల్లి దండకారణ్యమని పిలువఁబడు ప్రదేశమిపుడు దయాశీలురగు నాంగ్లేయప్రభువుల పరిపాలనమునకు లోనైనది మొదలు చెన్నపురిరాజధాని యని పిలువఁబడుచున్నది. చెన్నపురిరాజధాని కుత్తరభాగమున నున్న జిల్లాలలో రెండవదియగు విశాఖపట్టణము జిల్లాలో బొబ్బిలి విజయనగర రాజ్యములు రెండునుగలవు. విజయనగర రాజ్యమును బరిపాలించువారు క్షత్రియులు. బొబ్బిలిరాజ్యమున కధీశ్వరులు వెలమవారు. విజయనగర సంస్థానము విస్తీర్ణమున బొబ్బిలి గొప్పదియైనను సాగుచేయఁబడు భూమి తక్కువ

యును పర్వతప్రదేశ మధికముగుటచే వారికాదాయమప్పుడు తక్కువగనె యుండెను. బొబ్బిలిరాజ్యమున కాదాయము మిక్కిలి తక్కువ. ఈరాజ్యములు రెండును సమానముగు నున్నతస్థితి నొందియుండుటచేత నొకరినొకరు మించవలెనను తలంపు పరిపాలకులకుఁ గలిగియుండుట సహజముగుటచేత నా సంస్థానాధిపతు లొండొరులతోఁ బద్ధమత్సరులై యుండిరి. రాజులు వైరులగుటచే వారిబంధువులు, మిత్రులు, పరిజనులునుగూడ పరస్పర విరోధభావములఁ బూనియుండిరి. ఈవిధ మొక తరమువారితో నంత మొందక తాతతండ్రులనుండి వంశానుక్రమణముగ నుభయరాజ్యముల వారినాశ్రయించి వచ్చుచుండెను. హైదరాబాదు సంస్థానమును పరిపాలన మొనరించు మహమ్మదీయ ప్రభువునకు నైజామనునది బిరుదము. నైజాముప్రభుత్వము వారికుత్తర సర్కారులలో నుండెడు జమీందారులందఱును గప్పము చెల్లించుచు సామంతరాజులుగ నుండిరి. గంజాము, విశాఖపట్టణము, గోదావరి, కృష్ణాజిల్లాలకే యుత్తరసర్కారులని పేరు. గోదావరిజిల్లాకు రాజమహేంద్రవరముజిల్లాయనియును కృష్ణాజిల్లాకు మచిలీపట్టణము జిల్లాయనియును నామాంతరములుగూడ గలవు. ముజఫర్జంగుగారును సాలబజ్జంగుగారును హైదరాబాదు సంస్థానమున కధీశ్వరులు కాఁగోరినప్పుడు రాజ్యప్రాప్తికి వారు ఫ్రెంచివారిసహాయ మపేక్షించవలసిన వారైరి. ఫ్రెంచివారు తమ

కట్లుసహాయము చేసినందులకు సింహాసనమధిష్ఠించిన యనంతరము ఫ్రెంచివారిసైన్యముల వేతనముకొఱకని యానవాబులు కొంతకొంత విస్తీర్ణముగల దేశమును ఫ్రెంచివారి కొసంగుచు వచ్చిరి. ఫ్రెంచివారు ఫ్రాన్సుదేశమున నివసించువారు. యూరోపుఖండమున ఫ్రాన్సుదేశము కలదు. మొదట నాదేశము నొకచక్రవర్తి నిరంకుశాధికారముతోఁ బరిపాలించుచుండెను గాని పిమ్మట ప్రజలు తిరుగుబాటుచేసి చక్రవర్తినిఁ దొలఁగించి ప్రజాప్రభుత్వమును స్థిరపరిచిరి. పిమ్మట ప్రజలచే నెన్నుకొనఁబడిన యాతఁడొకఁడు కొంతకాలము నియమానుసారముగ నధ్యక్షుఁ (ప్రెసిడెంటు) డను నామముతోఁ బరిపాలనము చేయుచుండును. నియమితకాలము పూర్తియగునంతనే మరియొకఁ డెన్నుకొనఁబడుచుండును. ఫ్రాన్సుదేశమునుండి కొంద రిండియాదేశమునకు మొదట వ్యాపారముకొఱకువచ్చి క్రమక్రమముగ రాజ్యమును స్థాపింపఁ బ్రయత్నించిరి. ఫ్రెంచివారిరాజప్రతినిధిగ హిందూదేశమునకు వచ్చిన డూప్లేదొరగారును గవర్నరుగనుండిన బుస్సీదొరగారును గూడ నిటుల మదరాసురాజధానిలో నధిక భాగమును నైజాము ప్రభుత్వమువారివలన సంపాదించుటచే సర్వస్వాతంత్ర్యములతో వారాదేశమునకు సర్వాధికారులైరి, నైజాముదొరతనమువారికి సామంతులగు జమీందారులందఱును గూడ ఫ్రెంచివారికి సామంతులై కప్పములు చెల్లించవలసి

యుండెను. నైజాము దొరతనమువారు సర్వాధికారులై యున్నప్పుడు వారిప్రతినిధులు 'జమాబందీ'కి బయలుదేరి జమీందారు లియ్యవలసిన కప్పమును వసూలుచేయుటలో నంతకఱకుఁదనము వహించకపోవుటచే జమీందారు లివ్వవలసిన సొమ్మధికముగా 'బకాయి' పడియుండెను. కాన దానిని వసూలుచేయుపని యత్యవసరమగుటవలన గవర్నరు బుస్సీదొరవారు జమాబందీకి బయలుదేరిరి. పెక్కుసంవత్సరముల నుండి జమీందారులు కప్పమును సరిగాచెల్లింపక తామేయనుభవించుచుంటచే దానినిప్పుడు వారివలన వసూలుచేయు టంత సుకరమైనపనిగాదు. కొందరుయుద్ధముచేసినగాని యివ్వనివారు గూడ నుండగలరను తలంపుతో గవర్నరుగారు గుఱ్ఱపుదళము తోడను, ఏనుఁగులతోడను యుద్ధభటులతోడను ఫిరంగుల తోడను, గూడ బయలుదేరెను. హైదర్జంగు సాహేబుగారు బుస్సీదొరగారికి సిరస్తాదారుగా నుండెను. సిరస్తాదారుఁడనఁగ గవర్నరుగారి యాజ్ఞప్రకారము వ్యవహారమంతయుఁ జక్కఁబెట్టు ప్రధానుఁడు. వీరిసైన్యమును నడిపించుటకు సైన్యాధిపతులు పలువురు వీరితోఁగూడ వచ్చియుండిరి. వారిలో కొంతమంది మహమ్మదీయులు మరికొందఱు ఫ్రెంచివారు. హైదర్జంగు సాహేబుగారు మహమ్మదీయుఁ డగుటచే చాలమంది మహమ్మదీయులా ప్రభువునొద్ద సైనికోద్యోగులుగను రాజకీయోద్యోగులుగను గూడ పనిచేయుచుండిరి. లాడూఖానుఁడు,

లాసూఖానుఁడు, షుకర్లీఖానుఁడు, జానుఖానుఁడు హుస్సేనుఖానుఁడు మొదలగు మహమ్మదీయులును, కుప్పి, కుప్లం, లా, మొదలగు పరాసువారును సేనానాయకులుగ నుండిరి. సిద్దీబిలాలు, హసనల్లీఖానుఁడు మొదలగు మహమ్మదీయులును నాగోజీరావు మొదలగు హిందువులు, రాజకీయోద్యోగులుగ నుండిరి. వీరికివలయు పరిచారకులుగూడ నుండిరి.

రెండవ ప్రకరణము.

వర్షకాలము తుదముట్టినది. కార్తికమాసముతోఁ గడసరి వానలుకూడ గడచినవి. మార్గశీర్షమాసము వచ్చినది. ప్రజలప్పుడే చలిచలి యనుకొనుచున్నారు. నిత్యమును సూర్యోదయము కాకమునుపే ప్రాతస్స్నానముచేయు నలవాటుగల కర్మనిరతులగు శ్రోత్రియ బ్రాహ్మణులుగూడ మునుఁగుఁ దొలగించి యంగవస్త్రమును జారీచెంబును చేఁబూని చెరువునందో యేటియందో మునుఁగుట కించుక వెఱపుగల వారగుచున్నారు. శుక్లపక్షమునఁ బంచమినాటి యుదయమున నొక సాహేబయోధ్య మైదానమునఁ బట్టణమువైపునకు వచ్చుచుండెను. విజయనగరమున రామలీలామహోత్సవము జరుపబడును. దానికనుగుణముగ నాయాభాగములకయోధ్య; జనకపట్టణము, లంకాపట్టణమునను పేరులు పెట్టఁబడియున్నవి. మన

మిప్పుడు చదివినయయోధ్య విజయనగరములోని యయోధ్య గాని సూర్యవంశపురాజులకు ముఖ్యపట్టణమై సరయూనదీతీరమున విలసిల్లెడు యోధజనాసాధ్యయగు నయోధ్యానగరము కాదు. సూర్యుఁడు తనకిరణముల చుఱుకుఁదన మొకించుకఁ జూపించుచుండెను. రాత్రియంతయు నిదురలేకుండ నడచిన మార్గాయాసమూ తెరువరిమొగమున నేమియుఁ గనఁబడుట లేదు. గాన నాతఁడు రాత్రిసుఖనిద్రఁజేసి వేకువవేళ సమీపగ్రామమునుండి బయలుదేరి, బాలభానుఁడు నిజకిరణాళి తన్ను లయింపకుండ విజయనగరమును చేరఁదలంచి యుండునుగాని గతదినమాతఁ డెండఁబడి బడలి సంజవేళకు సమీపముననున్న పల్లెటూరిజేరి యచట నిద్రించుటచేఁ బెందలకడ మేలకువరానికతంబున నతఁడొకించుక ప్రొద్దుటియెండ చవిఁజూడ వలసిన వాఁడయ్యెను. కోటగుమ్మమును జేరుసరికి 9 గంటలు మ్రోఁగినవి. కోటలోనుదయభేరి మ్రోఁగింపనారంభించిరి. రాజుగారి కటాక్షము నపేక్షించివచ్చు నుద్యోగాభిలాషులగు నూతనపురుషులవలె సంశయించుటగాని నిత్యమును రాకపోకల కలవాటుపడిన చనువరివలె చురుకుగ లోనికేగుటగాని యాతఁడొనరింపక "రాజుగారెక్కడనున్నార"ని యధికారపురస్సరముగు కంఠధ్వనితో నచట నియమమును నెరవేర్చుచున్న ద్వారరక్షకు నాతఁడు బిగ్గరగనడిగెను. తననియమానుసారముగ రాజకీయలాంఛనములగు నుడుపులను దొ

డిగికొని కత్తితుపాకి మొదలగు నాయుధములను ధరించి తాను తనయుద్యోగధర్మము ననుసరించి నిలువరింపబడవలసిన వారచటికెవ్వరును వచ్చెడునలవాటు లేకుండుటచేతను ద్వారరక్షణకార్యము నామమాత్రమే యగుటచేతను కొంచెము పరాకుగా దీపస్తంభము నానుకొని పెదమొగముగనున్న నాఘారాసిపాయి యీసాయుధుఁడగు తురకజవాను గద్దింపుటువి నాలించి దద్దరిల్లి ముడివడిన కనుబొమలచేత భీకరముగఁ గనఁబడుచున్న నాతనివదనమును గనుగొని యాతఁడెవ్వరో యధికారపురుషుఁడని యనుమానపడి కొంతవంగి సలాముఁజేసి "సాహెబుగారు! తామెవ్వరో! ఎచటనుండి వచ్చుచున్నారో సెలవొసంగిన మహాప్రభుగారికి వర్తమానమంపెద" నని వినయముతో నుడివెను. మేము బుస్సీ సర్కారువారిప్రధానమంత్రిగారగు హైదర్జంగు సాహెబుగారు పంపినజవానులము వారు మీరాజాగారికి తాఖీదులనుబంపిరి. యీతాఖీదులను మేము మీరాజుగారికి చూపించి వెంటనే పోవలసియున్నది గాన తడవుసేయక మీరీవర్తమానమును మీప్రభుగారికి దెలుపుడుచేయవలెను. మేమొకగడియయైన తడయఁజాలమని" సాహేబునుడివెను. సిపాయి యీమాటలనువిని తనకు వారెవరో తెలియకున్నను వారెవరో యధికారపురుషులగుదురని మాత్రము నిశ్చయించి తడవుసేయక వెంటనేలోనికి బోదగిన వానికొరకు నలువంకలఁ జూచునంతలోనే రాజుగారి

సన్నిధానవర్తియగు సేవకుఁడొకఁడు కడు వడివడిగలోనికిఁబోవుచుండ వానిఁబిలచి వానికాయుదంతం బెరింగించి సాహేబును వానితో సాగనంపెను. సేవకుఁ డతనిఁగొన్నిద్వారములు దాటించి లోనికిఁగొనిపోయి యచట వేయఁబడియున్న యొకయాసనముపై నతనిఁగూర్చుండబెట్టి లోనికిఁబోవుటకు తగినరీతి నడుముకట్లు మొదలగువాని నన్నిటిని జక్కఁబరచుకొని యాస్థానమండపమున నమాత్యద్వితీయుఁడై యున్న ప్రభుని దర్శించి యాప్రధానుని రాక నెరింగించెను. బుస్సీమొదలో హైదరుజంగెవరో గూడ రాజేంద్రునకంతగ జ్ఞాపకము లేక మంత్రి మొగమువంకఁ జూచెనుగాని మంత్రికాయుదంత మంతయు బాగుగ తెలిసియుండుటచేత వారునిజామునివలన దేశమునుబడసిన విధమును వారిప్పుడు సర్వాధికారులైయున్న చందమును నెరిగించి వారియాజ్ఞ తమకవశ్యము పాలనీయమని విన్నవించెను. దానివినినంతనె శీఘ్రమా దొరలదూతను లోనికి రావించి యుచితగతి నాతని కుశలప్రశ్నమారసి నీరాకకు గతమేలయని యడుగ నాతఁడు తనకడనున్న యాజ్ఞాపత్రమును మంత్రిచేతికందిచ్చెను. మంత్రి దానినివిప్పి చదువుకొని "మహారాజా శ్రీయుతులగు బుస్సీదొరవారు ఫ్రాన్సువారి గవర్నరుగా నున్నారు. వారుసిస్తు వసూలుకొరకు కార్యనిర్వాహకుఁడగు హైదర్జంగు సాహేబుగారితోడను తదితరపరివారముతోడను గోదావరీనదీతీరమున విలసిల్లు రాజమహేంద్రి

వరపురమునకు వచ్చి యచట విడిసియున్నారని మనము వారికివ్వవలసియున్న విత్తమునంతయుఁ గైకొని శీఘ్రముగ వారిదర్శనమునకు రావలయునని మనకీపత్రిక నంపియున్నారని మనవి చేసెను. దానివిని సాహేబునుజూచి 'మీరు రాజమహేంద్రవరమున నెచటవిడిసితిరి. మీరిటనుండి యెటకేగెదరు. గవర్నరుగా రెంతసిబ్బందితో వచ్చియున్నారు. వారచట నెంతకాలముందురు. పిమ్మట నెటకేగెద' రని రాజు ప్రశ్నింపఁ గోటిలింగప్రదేశమున డేరాలు వేయఁబడినవనియును దానును మరికొందఱును జమీందారులందఱకడకును బయలుదేఱితిమనియును వారు వేరువేరు జమీందారుల కడకేగిరనియును దాసిటకు వచ్చితిననియును మార్గమునకొందఱు జమీందారులను జూచి వారికిఁ బత్రికలనిచ్చితిననియు నిటనుండి మరికొందఱిని జూడఁబోవలసి యున్నదనియును గవర్నరుగారు చతురంగబలసమన్వితులై వచ్చియున్నారనియును మిమ్ములను శీఘ్రముగఁ జూడఁగోరుచున్నారనియును గూడ నాతఁడు తనకుఁ దెలిసినంతవర కాయుదంతమంతయును విన్నవింప దానిసాంతముగ నాలకించి యాతనికి భోజనాదిసత్కారంబుల నొనరించి తగిన బహుమతి నొసంగిపంపుఁడని మంత్రితో నాభూపాలుఁడు నుడివినంతన మంత్రి తనకనుసన్నఁ జెంతనున్న పరిజనునకానతియియ నాతఁడతనిఁ గొనిచని మంత్రియాజ్ఞ చక్కఁగనిర్వర్తించి వానిసాగనంపెను. వీనివలెనే పలువురుభటులు పెద్దాపురవ కాసింకోట మొదలగు పట్టణంబులకేగి యుండందుఁగల

జమీందారుల కాజ్ఞాపత్రముల సమర్పించియుండిరి. మొదటి నుండియు బొబ్బిలి విజయనగరము రాజులకు బలవద్విరోధ మేర్పడియున్నదని మాచదువరు లిదివరకే చదివియున్నారు. విరోధముకతమున నెట్లైనఁ బగతురఁ బరాజితుల నొనరింపవలెనని విజయనగర పురాధిపతియగు పూసపాటి విజయరామగజపతి నృపాలుఁ డెంతయుఁ జింతించుచుండెను. బొబ్బిలిరాజ్యమును బరిపాలించు రావుగంగారావు మహీపాలుని పాలనున్న సైన్యంబులకన్న గజపతీంద్రుని సైన్యంబులసంఖ్య యధికమే యగునుగాని వెలమవారిబలంబులు తక్కువయైనను కల కొలఁదిపాటి వీరులును బ్రబలబలాతిరేకంబున వాసిఁగన్నవారగుటచే వార లితరుల కజేయులగుచుండిరిగాననే బొబ్బిలివారు తక్కినజమీందారుల కందఱికిని భయనిధానులుగా నుండిరి. విజయరామగజపతి నృపాలునకు రావువారిపై నపరిమితమగు నాగ్రహము కలిగియున్నను వారిపరాక్రమం బాతఁ డెఱుంగకపోలేదు. ముక్కువ మొదలగు ప్రదేశంబుల నుభయులకు జరిగిన చిన్న చిన్న పోరాటములలో రావువారు విజయులగుట నాతఁ డెఱుంగునుగాని తనమానసమును దహించుచున్న యీర్ష్యానలం బతని నుచితానుచిత పరిజ్ఞానదూరునిఁ గావించుటచే బుస్సీదొరవారి వార్తాహరి రాకకుఁ బూర్వమే రాజు మంత్రితో బొబ్బిలివారిపై దాడివెడలుట యవశ్యకర్తవ్యమని యెంతయుఁ బట్టుదలతో వాదింపసాఁగెను, మంత్రియగు జగన్నాథరాజామాత్యుఁ డాతని యాగ్రహంబును ఆపా

ర్యములఁ బ్రశాంతం బొనరించుచు మీరు పరిపాలించు దేశముకన్న వారిదేశంబు పెద్దదిగాదు. మీకుఁగల యైశ్వర్యంబున వారియైశ్వర్యం బొక లెక్కలోనిదిగాదు. సర్వథంబుల మీరు వారికన్న మిన్నలనియే యనఁదగును. మఱియును మనకును వారికిని వైరకారణంబు లేవైనఁ గలిగినఁ గలుగనిండు. వానిఁ బురస్కరించుకొని నిష్కారణంబుగ వారిపై యుద్ధంబునకు సిద్ధపడిన మన మన్యాయమునకుఁ బూనితిమని లోకులు మనలనిందించెదరు. పోనిండు. మనము ప్రజలపలుకుల లెక్కసేయకున్నను జయాపజయంబులు నిశ్చయించుట యసాధ్యము. ధర్మంబునకే జయంబుగలుగునని పెద్దలువచింతురు. మఱియు నిదివఱకు జరిగినకయ్యంబులలో జయలక్ష్మి మనలనే వరించెనని చెప్పఁదగు నవకాశములు లేవుగావున దేవరవారు శాంతభావమూని సమయమునారసి చతురోపాయంబులను జతురతతో నుపయోగించి కార్యసాఫల్యం బొనరించుకొనుట కర్తవ్యంబని" వినయముతో విన్నపముచేసెను.

అతఁ డిట్లుచెప్పుచుండఁగనే నానాదేశాధీశ్వరుల సందర్శించి తమపాండిత్యమును వెల్లడించి విద్యాపోషకులగు ప్రభువుల వలన సర్వసన్మానముల నందుకొన బయలువెడలి కొన్నిసంస్థానముల కేగి సత్కరింపఁబడి బొబ్బిలికేగి యెల్లపూజలన్దనిసిన పండితులిరువురు విజయనగరమునకు వచ్చి వర్తమానమంప రాజును సరసుఁడగుటచే శీఘ్రంబుగ వారలలోనికి రావించి పూజించి యెందుండి వచ్చుచున్నారని యడిగెను.

వారు బొబ్బిలినుండి వచ్చుచున్నామని చెప్పి బొబ్బిలివారికిని రాజునకును గల విరోధమెఱుంగనివారగుటచే రావువారి వదాన్యతను గుఱించి ప్రభునికడకై వారంబు సేయ నాతఁడంతకన్న నధికంబుగ తమ్ము గౌరవించుననియో లేక యథార్థముననే తెలుపుదమను తలంపుననో తాము చూచిన రాజులందఱిలో బొబ్బిలివారికిఁ జాలినవారెవ్వరును లేరని యధికముగఁ గొనియాడసాగిరి. వారలు తన వైరుల నపారంబుగఁ గొనియాడుచున్నారను నలుకచే భూపుఁడు వారలకేమియు నొసంగకయే సాగనంపెను. ఇట్టులాగ్రహ పరవశుండై యుండి వైరుల జయింపనెట్టి వెరవునుగానక తహతహనొందు సమయముననె బుస్సీదొరగారి దూతవచ్చుట తటస్థించినది. వారివర్తమాన మాలించినంతనె యారాజేంద్రుని తలంపున నెట్టియూహలు కలిగెనో తెలియుట సాధ్యముకాదు. గాని శాత్రవవిజయమునకుఁ దనకొక సాధనము దొరికినట్లాతఁడు తలంచియుండును గాననె యాతఁడు మొదటనే దొరల దర్శింప నుద్యుక్తుఁడై యందులకుఁ దగిన సన్నాహంబు లొనరింప నుత్తరువు లొసంగెను. రాజు రాకకుముందే రాయబారులేగి బుస్సీదొరవారిని హైదర్జంగును దర్శించి తమతోఁ డొసంగిన కానుకలను వారికి సమర్పించి యాతని రాజ్యపరిపాలనా కోవిదత్వంబును స్వామిభక్తియును వారికి విన్నవించి వారిమనం బాతనియెడ సుముఖంబుగ నొనరించిరి. తమయాజ్ఞాపత్రి మందుటయే తడవుగ నింత విధేయుఁడై కప్పమును కానుకలను దివాణమువారికి

సమర్పింప ముందు బేగీరావులనంపి వారివెనుకనే తానుకూడ తరలివచ్చుచుండుట వినినంతనే యాసుబేదారుల కామహారాజుపై నధికగౌరవము ననుగ్రహమును కూడ కలిగినది. కతిపయదినంబుల కతఁడర్హపరిజన పరివృతుఁడై యానగరమున కేగెను.

మూఁడవప్రకరణము.

బంధుమండలి రాజమందిరమున నిండియుండిరి. అంతఃపురమున కాంతామణు లెందఱో వచ్చియుండిరి. పట్టణమంతయు బారాదరీలతోడను బురుజులతోడను హైదరాబాదు తట్టీలతోడను జెండాలతోడను దోరణములతోడను మనోహరముగ నలంకరింపఁబడి యుండెను. మంగళవాద్య ధ్వానములు రేయింబగళ్ళు విరామము లేకుండ మ్రోఁగుచుండెను. వివాహమునకు పిలువఁబడిన స్నేహితులు మొదలగు వారింకను వచ్చుచునే యుండిరి. వారికొఱకు బసలేర్పఱుపఁబడుచునే యుండెను. వివాహమునకుఁ గావలసిన పరికరములు శాకములు, ఫలములు, అనఁటియాకులు, గుమ్మడికాయలు, పెరుగు కుండలు, క్షీరఘటములు మున్నగునవి కావడులతో వచ్చుచునే యుండెను. పట్టణమంతయును కలకలలాడుచుండెను. దొరలపత్రికను గొనివచ్చిన మహమ్మదీయుఁ డీపట్టణము పేరేమని యెవరినో యడుగఁగ “బొబ్బిలి” యని చెప్పిరి.

అతఁడు చూడవచ్చినది బొబ్బిలిరాజుగారినే గాన మెల్లమెల్లగ రాజవీథినరుగుచుని యలంకారమేలయీవాద్యముల మ్రోఁతకు గతమేల యని యడుగుచున్నవారి నాతఁడడుగ బొబ్బిలి రాజుగారగు రావురంగారావుగారి తమ్ముఁడు వేంగళరావుగారికి పెండ్లియని తెలిసినది. తాను వచ్చినపని త్వరితముగ జరుగవలసినదగుటచే నాతఁడటనాగక వడివడిగ రాజమందిరమున కేగి తనయుదంతమును కావలివారి కెఱిఁగింప వారాతనివార్తనేలి కెఱిఁగించి శీఘ్రముగ మరలివచ్చి వానిలోనికిఁ గొనిపోయిరి. పత్రికలను రాజప్రధానునిచేఁ జదివించి బంధుజనపరివేష్టితుఁడై యాలకించెను. జవానులనుచితరీతి గౌరవించి సాగనంపెను. పెండ్లికార్యముల తొందరలో వారందఱుండుటచే నాతొందర లడఁగినయనంతరము దొరలదర్శనంబున కరుగ వచ్చునను తలంపుతో నీలోన వారికి వ్రాయఁదగిన దేముండు ననియు వ్రాయకున్న బాధయేమనియు వారు తమయింట వివాహము జరుగుచుండుటచేఁ గొంతకాలము తాళిదర్శనము నకు వచ్చెదమనిగాని ప్రస్తుతము తమచెంత విత్తము సిద్ధముగ లేదనిగాని వెనుకనుండి పంపెదమనిగాని దొరలకుఁ బ్రత్యుత్తరము వ్రాయలేదు. రాయబారినైన పంపలేదు.

నాల్గవప్రకరణము.

——:0:——

పరమపవిత్రమగు కోటిలింగ పుణ్యక్షేత్రమున లెక్క లేనిగుడారములు వేయఁబడియున్నవి. బుస్సీదొరవారు నివసిం

చుటకు భుజించుటకు రాజకార్యములఁ దీర్చుటకు హైదరజంగు మొదలగు పెద్దయుద్యోగులు నివసించుటకు వేరువేరు పెద్ద గుడారములు వేయఁబడినవి. నిండోలగం బొనరించుటకు జమీందారులతో రాజకార్యంబుల ముచ్చటించి నిర్వర్తించుటకు నొకవిశాలమగు డేరా వేయఁబడినది. మఱియును సైనికులకు ముసద్దీలకు పరిచారకులకు బారకీచులు నిర్మింపఁబడినవి. దివాణమువారిని దర్శింపవచ్చిన జమీందారులు వారివారికివలయు గుడారములఁ బ్రత్యేక ప్రత్యేకముగ నిర్మితములఁగావించిరి. ఇట్లా ప్రదేశమంతయు నొకజనసమ్మర్దమగు పట్టణముక్రింద మారిపోయినది. దినకరుఁడు తనదివసకృత్యమంతయు నిర్వర్తించి విశ్రాంతిఁగోరి పశ్చిమదిశాకాంతయంతికమున కరుగుసమయ మాసన్నమైనది. గోదావరీ విమల సలిలమున నవగాహన మొనరించి వాయుకిశోరములు తమ స్పర్శమాత్రమునఁ బ్రాణికోటిమానసముల కానందమునుకలిగించుచుండెను. ఎల్లవారు నాఛాయావల్లభునివలెనే తాము తమతమపనులను విడనాడి మనోహరమగు నాయస్తమయ సమయమున గోదావరీతీరమందలి యిసుకబయళ్ళపై మంద వాయువు నాసించుచు సంచరింపసాగిరి. కొందఱు తమతమ వారువంబుల నధిరోహించి చిత్రవిచిత్రగతుల వానినడపించుచు విలాసముగఁ జరించుచుండిరి. మరికొందఱు దినమెల్ల శ్రమంపడి పనిచేయుటచే ఘర్మవారిసిక్తములగు తమమేనుల చెమ్మటలుమానునట్లు గోదావరి యిసుక రేవులలో దిగి మనసువచ్చి

నట్టి లీఁతఁ గొట్టుచు జలవిహారమొనరించిరి. మఱికొందఱు తమ యనుచరు లందిచ్చెడు బాగాలను మోదమున స్వీకరించుచుఁ జెంతనున్నవారితో మాటలాడుచుఁ జరించుచుండిరి. ఘుమఘుమవాసనల వెదఁజల్లుచు హుక్కాలను పరిజనులు వెంటఁగొని రాఁ బుడబుడధ్వనులతో నాధూమమును బీల్చుచు మరల నాసికారంధ్రముల విడుచుచుఁ దురుష్కనాయకులు కొందఱు సంచరించుచుండిరి. ఇట్టులెల్లవారును తమతమయిచ్చ వచ్చిన మచ్చున సంచరించి శీతభానుఁడు తనకిరణములగుండ నమృతవర్షమును గురియించుచు సమస్తపదార్థముల రజితమయము లొనరించుచున్నాఁడో యన వెన్నెల కన్నులపండువుగ వ్యాపించుసరికి గుడారముల దరిఁ జేరిరి. నియమితకాలములందు నియమితకార్యములఁ దీర్చుట విధియనునటు లప్పటికప్పుడే పరిజనులు నాగుడారములనున్న దీపకళికలను వెలిగించి కాంతిమయ మొనరించిరి. బుస్సీదొరవారి డేరా యొకదెసను హైదర్జంగుగారి డేరా యొకదెసను తక్కినగుడారములకు దూరముగ వేయఁబడియున్నవి. బుస్సీదొరవారి గుడారముకడ పరాసుసైన్యాధిపతులలోఁ గొందరితో నా రాష్ట్రపాలకుఁడు వినోదప్రసంగములఁ బ్రొద్దుపుచ్చుచుండెను. హైదర్జంగు సాహేబుగారు గుడారమున కొక ప్రక్కనారు బైట నాసనములు వేయఁబడినవి. అచట రాజులుకొందఱును మహమ్మదీయులు కొందఱును హైందవులు కొందఱు నర్హాసనములఁ గూర్చుండియుండిరి. మధ్యభాగమున నొకయెత్తగు

బల్లపైని వేయఁబడిన పట్టుమసలందుపై నాసీనుఁడై వెనుక నమర్పఁబడిన 'లోడు' నకుఁ జేరఁబడి సేవకుఁడొకఁడు వింజామరవీచుచుండ హుక్కాయినిఁ బీల్చి వింతహాయి ననుభవించి తనయెదుట నవయౌవన విలాసవతులగు వారకాంతలొనరించు నృత్యగానంబుల కనివిని సంతసించుచు నాతురకబిడ్డఁ డుచిత ప్రసంగములాచరించుచుండెను. సభాసదుల కర్ణపుటములదఱు నట్లు భేరీభాంకరణంబులు భోరుసెలంగిన వినియాధ్వని శత్రుజనుల రణభేరీధ్వానమోయను సందియంబున హైదర్జంగా యుదంతము నారయవలెనని యాజ్ఞాపింపఁ జూడఁబోయిన వారలేతెంచి వైరిజనులెవ్వరును దాడివెడలలేదనియును తమదర్శనమునకు విజయనగర సంస్థానాధీశ్వరుఁడగు విజయరామగజపతినృపాలుఁడు సేనాసమన్వితుఁడై వచ్చుచున్నాఁడనియును విన్నవింప నారాజన్యునకు స్వాగతమొసంగఁ దగినవారినంపి యాతఁడు కొలువుకూటమున కేతెంచినంత లేచి గౌరవించి యర్హాసనంబొసంగి సేమంబడిగి కొంతతడవాతని నావినోదసాగరంబున నోలలాడించి ప్రొద్దుతడవైనదిఁక మనము నేటికిఁ గొలువుఁ జాలింతము. తామును మార్గాయాసమున నెంతయు బడలియున్నారు గాన నీరాత్రిసుఖనిద్ర గావింపుఁడెల్లి యెల్ల కార్యంబుల నిర్వర్తింతమని సానునయంబుగ విన్నవించెను. నాటిరాత్రి వారందఱును వారివారివిడిదలకేగి భోజనాదికంబు లొనరించి సుఖనిద్రఁ జెందిరి. తనపనియెటుల నెరవేఱునో యను నుమ్మలికఁ జాలసేపు నిదురపట్టక యానృపాలుండెట్టి

కేలకు నిద్రావశుఁడై మైమఱచియుండెను. నాగోజీరాయ ప్రముఖులగు నుద్యోగులు వచ్చియున్న జమీందారులియ్య వలసిన పైకమునకు లెక్కలనుసరిచూచి వారొసంగిన విత్తమును గైకొని వారికిరసీదుల నొసంగి వారితోఁగల కార్యములెల్ల పూర్తిఁగావించుచుండిరి. ఆయాజమీందారు లిదివరకిచ్చుచున్న కప్పము లధికముచేయుట తగ్గించుట లేక యెప్పటియటు లేయుంచుట మున్నగునంశములు తీర్మానించుటకొక్కరొక్కరినిగ వారిని తనకడకురప్పించి వారితో మంచిచెడ్డల ముచ్చటించి పాడుచేయఁదగిన దానినిర్ధారణచేసి యా విషయమును బుస్సీదొరవారికి విన్నవించి వారిచేసరియనిపించి హైదర్జంగు వ్యవహారములన్నిటిని చక్కఁజేసి జమీందారుల వీడ్కొలుపుచుండెను. ఇటులే విజయరామరాజుగారి వ్యవహారమునుగూడ నంతయును సొంతమైన యనంతరమాతఁడేదియో యేకతమ ముచ్చటింపవలసిన యంశము కలదని వర్తమాన మొనరింపవలెనని యానృపునకట్టి సమయము కలుగఁజేయ నాతఁడుదర్శనమున కరుదెంచెను. వచ్చిన నృపాలు ననుకూలముగ నాదరించి కుశలప్రశ్న మొనరించి "మీరేదియో వర్తమానముంపితిరే చెప్పవలసిన దేదియో సెలవిండ" ని సాహేబునుడివెను. "చిత్తము దివానము వారితోఁ గల కార్యములన్నియును ముగిసినవి; తమ సెలవును దొరవారి సెలవును గైకొనుటయే కొఱవడియున్నది" అటులా! తక్కిన రాజులందఱతోడను గల పనులన్నియునుగూడ

ముగిసినవని నాగోజీరావు చెప్పియుండెను మీరందఱును కలిసియే వెళ్ళెదరా? లేక వేరువేరుదారులఁ బోయెదరా?

"ఈ మకామునకు నారాజధాని కడుదూరము. తక్కిన వారి నివాసములు చేరువయగుటచే వారుమధ్యమధ్యనే యాగిపోయెదరు. నాకన్న దూరమేగవలసినవారు కలరుగాని వారింకను దివానమువారి దర్శనమునకు వచ్చినట్లగుపడదు.

"అలాగుననా? నాగోజీరావుగారూ! రాజులందఱును వచ్చిరా? లేక యింకను రావలసినవారున్నారా? మనపత్రికలందిన ట్లందఱకడనుండి ప్రత్యుత్తరములు వచ్చినవా లేదా"

"మహాప్రభో రాజులందఱును దర్శనమునకువచ్చిరి. ముందు మకామున దర్శనము చేసెదమనియు యీ మకామునకు రానంతరాయములు కొన్నికలవనియును కొందఱు సహేతుకములగు విజ్ఞాపనపత్రముల నంపిరి. కాని బొబ్బిలిసంస్థానాధీశ్వరులు మాత్రమెవ్వరును రాలేదు. వారికడనుండి విజ్ఞాపనపత్రమును మనకింకను చేరలేదు" "వారటుల రాకుండుటకుఁ గారణమేమో యారసితిరా? వారు సత్వరముగ రావలయునని వారికి మరల వ్రాసిపంపితిరా." "వారికడకేగిన జవానులు మరలవచ్చి తాము వారికి మనపత్రికల నొసంగితిమనియును వారు సగౌరవముగ వానినందుకొనిరనియును వారేమో వివాహపుఁదొందరలో నున్నారనియునునుడివిరి. కాన వారాపరిణయ కార్యములు ముగిసిన వెంటనేరాఁగలరని తలఁచితిని. నిన్ననే మరల వారికి మరియొక లేఖను వ్రాసిపంపితిని

దానినందుకొని వారు రాఁగలరు" "విజయరామరాజుగారూ! వారిని మీరెఱుంగుదురా? నాగోజీరావుగారు! మంచిది మీరు మీపనిమీఁదనుండుడు. "స్వామీ నేను సెలవుగైకొనియెద" నని నాగోజీరావు పనివినియెను "చిత్తము నేను వారినిబాగుగ నెఱుంగుదు" నని విజయరామరాజు ప్రత్యుత్తర మొసంగెను "వారు రాకుండుటకును ప్రత్యుత్తరముఁగూడ నంపకుండుటకును గారణము పెండ్లితొందరయే యని మీరుకూడ తలంతురా?" "పెండ్లితొందరయగునో కాదో నేనెఱుంగను గాన మనవిచేయఁజాలను. "వారెట్టివారు? మాయందధిక వినయభయభక్తియుతులేనా?" "స్వామీ! తమవంటిప్రభువులు వారిస్థితిగతుల నన్నడిగినపుడు నేను యథార్థమునే చెప్పవలెను గాని దాపరికముచేసిన లాభములేదు. నేను దాచినను నిజము నిలుకడమీఁదఁ దమకే తెలియఁగలదు. గాననే నిపుడేమిచెప్పినఁ దామెట్లుభావింతురోయని జంకుచుంటిని" "రాజాగారు! మీయుదంతమంతయు నేనును బుస్సీదొరగారును లెస్సగా వినియుంటిమి. మీరు మాకు ముఖ్యస్నేహితులలో నగ్రగణ్యులగాన మీరు సందియము నొందకుఁడు" "బొబ్బిలిసంస్థానము నేలువారు వెలమవారు. వారు మిక్కిలి పౌరుషముగలవారు. వారిరాజ్యమంతయు నరణ్యప్రాంతము. కొండజాతులవారందఱునువారికి సైనికులు. వారిలో శ్రీరంగారావుగారు సింహాసనము నధిష్ఠించియున్నారు. రంగారావుగా రసమానప్రతాపశాలి. అతనిసోదరుఁడగు

వేంగళరావుగారు వయసున బాలుఁడైనను ప్రతాపమున నప్రతిమానుఁడు. వారితరుల నరకుసేయువారుగారు. సామాన్యముగ వారినెదిరించి జయముగాంచు టెంతటివారికైన నశక్యమగునని" "ఏమేమీ! అంతటిప్రతాపవంతులా వారట్టిచోఁ దమప్రతాపమును నమ్మి మాఫిరంగులప్రభావ మెఱుంగక మాయెడల ననాదరణభావము వహించి యుపేక్షించ లేదు గద?" "సాహెబుగారు! ప్రతాపవంతులా యని సామాన్యముగ నడుగుచున్నారా? బొబ్బిలివారిపేరైన నెత్తుట కెంతటివారికైన శక్యమగునా? వారన్నదమ్ములిరువురే యని మీరు భావించుచున్నారు. చెలికాని వేంకటనాయుఁడుగారు చెప్పి పొడుచు మేటివీరుఁడు. దామెర్ల ధర్మారాయుఁడుగారు తలఁపున చాలినంతనె పగతుఱసైన్యంబులు నీరంబునైనఁ దాప్రవ వెఱచు. పంతెన బుచ్చన్నాగ్రణి. నర్సారాయుఁడు మొదలగువీరు లసంఖ్యాకులై యున్నారు. వీరందఱొక యెత్తు. శాత్రవసంహారసింహుఁడగు తాండ్రపాపారాయుఁ డొక్కఁడొకయెత్తు" "తాండ్రపాపారాయుఁడా! ఆబలశాలి ఆ రాజున కెట్టిబంధుగుఁ డతఁడెట్టివాఁడు? మరియు నేమిగలదు" "ఆమహావీరుఁ డాభూపాలునకు బావమఱఁది. ఆతఁ డిరుగరంబుల భీకరంబులగు కృపాణంబులఁగొని రణరంగంబున కడ్డుపడిన వలయాకారంబుగ చుట్టును శత్రుజనంబుల యుత్తమాంగములు మొత్తంబులై పడియుండును. వారు వీరన నేల? నాబొబ్బిలిభూసారమెట్టిదో యెఱుంగనుగాని యందుఁ

బుట్టిన పసికూనలుగూడ నసమానశౌర్యవిభావసు లగు చుందురు. నేనిటులఁ జెప్పుచుండుటచే నేను వారిని స్తుతించు చుంటినని మీరు తలంతురేమో నేనెన్నడును స్తుతిచేయు వాఁడనుగాను మీ రిదియంతయును నిక్కువంబని నమ్మ దగును. సందియమేమియు లేదు. "రాజుగారు! మీమాట నేను కాదనఁజాలనుగాని వారెట్టిశౌర్యాన్వితులైనను మా ఫరాసుపారశీకసైన్యంబుల నెదిరి గెలువ నేరికినితరంబుగాదు. వా రందుఁగల ముక్కడస్థభూపాలుర కొందఱ నుక్కడగించిన నుక్కడింతురుగాక భీకరంబులగు మాఫిరంగుల ముఖంబుల నుండి యగ్నిజ్వాల లెగయ నాయసగోళంబు లెగిరి గుండెలు వగిల్చి శాత్రవసైన్యంబులఁ దండోపతండములుగ నేలఁ గూల్చుచున్నప్పుడు వారెట్టిమేటిమగలైన నేమిచేయఁగలరు. గాని మాప్రభావ మొక్కించుక వారికెఱిఁగించిన బాగుండి యుండునేమో" "స్వామీ! వారట్టిగర్వముచేతనే తమ యాజ్ఞం దిరస్కరించిరని మనమిప్పు డెల్లు నిర్ధారణముగ చెప్పఁ గలము. కాకున్న వారిస్వభావము లట్టివగుటచేఁ గొంచె మను మానించుటకు మాత్ర మవకాశముకలదు. మఱియును నేనును వారును బరస్పరస్నేహభావమును గలిగియుండలేదు గాన నేను వారితో నెటులమాటలాడి మీప్రభావమును వారి కెఱుకచేయఁగలను?" "సరి సరి! మిమ్ముల నే వారు నిరాకరించి మీతోడనే పగబూనినపుడు వారు మాయాన మాత్రము మన్నింతురా? మా రాక వారు సరకుచేయుదురా?

నిజముగ నాకిపుడు వారిరాజభక్తినిగుఱించి సందియమే కలుగు చున్నదిజుఁడీ! గాని మీ రేల వారినెదిరించి యోడించి బుద్ధివచ్చునటుల జేయక యింతకాలముపేక్షించితిరో తెలియఁ జాలకున్నాను" "చిత్తము. సర్వకార్యభారము వహించిన ప్రభువులు తాముండ లేనిపోనియధికారము కల్పనచేసుకొని నేనట్లు చేయ సాహసించితినేని యవ్వాల దివాణమువారు నన్నెట్లుగా భావింతురో యనుసందియంబున వారిదుండ గంబులు నాచెవిని బడియు నే నుపేక్షవహించుట విధాయక మైనది" "రాజుగారు! నాకిప్పుడంతయు విస్పష్టమైనది. మీ రెంత దాపురము చేయుచున్నను నేను తెలుసుకొనఁజాల ననుకొంటిరా! వారు తప్పక మాయెడఁ దిరస్కారభావమును వహించియున్నారు. నిజము చెప్పుచున్నాను. మేమిఁక వారి నుపేక్షింపరాదు. మాయెడ దిరస్కారముచూపించినసామంత రాజుల నొక్కరిని మేము చూచియుఁజూడన ట్లుపేక్షిం చినచో నిఁక మాపరిపాలన మేమియును సాఁగదు. దేవుని దయవలన నట్టిదేదియుఁ గలుగకుండుఁగాక. కలుగుటయే నిజ మైనచో వారిపై దాడివెడలి వారినోడించి పారఁదోలి రాజ్య మును గైవసముచేసుకొని మరియొకరికి దానినొసంగుట రాజ నీతి" "చిత్తము చిత్తమంతటియుపద్రవము జరుగదనియే నా తలంపు. కాలవైపరీత్యమున జరుగుటయే తటస్థించినచో నేనొక మనవిఁ జేసికొనుచున్నాను. నారాజ్యమునకు బొబ్బిలిరాజ్యము మిక్కిలి సమీపముగాన దాని నింకొకరికొసంగుటలో నాకుఁ

దెలియఁజేయకుండ మీ రేమియును జేయరాదు. మఱియు నంతటివైపరీత్యమే తటస్థించినచో సంగరంబున దేవరకుఁ దోడ్పడుటకు నాసైన్యంబులతో నేను సంసిద్ధుఁడను" "మిత్రమా! మీయౌదార్యమును నే నెట్లు కొనియాడవలెనో తెలియఁజాలకున్నాను. మీవాగ్దానమునకు నేనెంతయును సంతసించితిని. మీరు కోరినటులే జరుపఁగలవాఁడను" "సాహేబుగారు! మఱియొకమనవి నాకాసంస్థాన మొసంగఁబడినచో మీరు నిర్ణయించినరీతిని నేనాకప్పము నొసంగుట కభ్యంతరమేమియును లేదు. సరిగదా ప్రకృతము దొరతనమువారికి విదేశమున యుద్ధము తటస్థించినదని వినియుంటిని. అందుల కెందులకైన నక్కఱకు వచ్చునేనిఁ దమకును బుస్సీదొరవారికి నిదోఁచినట్లు వినియోగించుటకుఁ బండ్రెండు లక్షలరూప్యమును కానుకగా సమర్పించుటకుఁగూడ నేను సిద్ధముగనున్నాను. రాజామాట చెప్పినంతన నాతురుష్కుఁ డెంతయు సంతసమంది బొబ్బిలివారు కప్పము చెల్లించకున్నఁ దప్పక యట్లే యొనరింతునని సప్రమాణముగ వచియించి యాతని వీడ్కొలిపెను. ఆతఁడును సెలవుఁగైకొని పెద్దాపురమున కరిగెను. పిమ్మట సాహేబు బుస్సీదొరను దర్శించి దినచర్య వినిపించుటలో బొబ్బిలివారు రాలేదనియును వారు రాకపోవుటకుఁ గారణము పరిణయమో లేక పరాక్రమమో తెలియకున్నదనియును వారిచర్య యనుమానాస్పదముగ నున్నదనియును దక్కినరాజులందఱుతోఁగల

పనులు నిర్వర్తింపఁబడినవనియును విన్నవించి విజయరామరాజుచేసిన వాగ్దానమును గుఱించికూడ మనవిచేయఁగ నంతయు నాలకించి తొందరపడవలదనియును మరల నొకపత్రిక రావువారికంపి వారందులకునుగూడ ప్రత్యుత్తర మొసంగకున్నను రాకున్నను మనమప్పటికిఁ దోఁచిన తెఱంగున నాచరించుకొనవచ్చుననియును ముందుమకామునకు పయనము సాఁగింపుమనియును పాప మా రావువారు పరాసువారి బలపరాక్రమము లెఱుంగక నిష్కారణము వారిక్రోధాగ్ని కాహుతు లగుచున్నారేమోయనియును బలికి యా దొర సాహేబునకు సెలవొసంగెను.

అయిదవప్రకరణము.

వివాహమహోత్సవము లింకను సాఁగుచునేయున్నవి. రాజమహేంద్రవరమున విడిసియున్నదొరల సభావిశేషములఁజూచి వచ్చుటకుఁ బంపఁబడినవేగులవారు వచ్చి సభాభవనంబున కొలువై యున్నరాజును దర్శించిరి. మహాప్రభూ! విజయరామరాజు జవానులు వచ్చిననాఁడే తనవకీలును తన కడకుఁ బంపి వారికిఁగానుకలు సమర్పించి పిమ్మటఁ దాను గూడ వారిదర్శనంబున కేగి వారిదయను సంపాదించు

కొనియెను. మఱియు నాతఁడొకనాఁ డేకతంబున హైదరు జంగుసాహేబు సమయమునుగోరి యాతనితో నేదో మంతనంబులాడెను. ఆ రహస్యసంభాషణం బంతయును తెలియ రాదయ్యెనుగాని బొబ్బిలివారు దివాణమువారి దర్శనమునకు రాకుండుటకుఁ గారణమునుగూర్చి యామంత్రి యడుగ నాతఁడేమో మీబలపరాక్రమముల వర్ణించి మీరొకరిని సరకుచేయనివారని వారికి గోచరమగునట్లు నుడివెననియును మిమ్ము కోటలోనుండి పారఁదోలి బొబ్బిలిరాజ్య మావిజయరామ రాజున కిచ్చున ట్లాప్రధానుఁడు వాగ్దానము చేసెననియును వారికి 12 లక్షలరూపాయలను కానుక నొసంగ నావిజయ రామరాజు బాసచేసెననియును మేము వింటిమి. తాము వారి యాజ్ఞా ప్రకారము దర్శనమునకుఁ బోలేదనియును సొమ్ము పంపలేదనియును ప్రత్యుత్తరముగూడ వ్రాయలేద నియును ఖానుఁడు రాజుమాటల నన్నిటిని విశ్వసించి మీరు పరాక్రమగర్వితులగుటచేతనే తమయాజ్ఞను నిర్లక్ష్యముచేసి తిరని నిశ్చయపరుచుకొని తమపై నాగ్రహముకలిగియున్నాఁ డని తెలియుచున్నది కాన ముందు చేయఁదగినదేదో దేవర నిశ్చయింతురుగాక" యని విన్నవించిరి. పిమ్మట భూకాంతుఁ డావృత్తాంత మంతయు బంధుమిత్రామాత్యులతోఁ దర్కించి తామిప్పుడు దర్శనమునకుఁ బోవుట కర్తవ్యమగునో కాదో కాకున్న నేమిచేయఁదగునో యను నంశమును జాలవఱకు

విమర్శించెను. తాము పెండ్లికొండరతో నుండుట కనిపెట్టి రాజు పగసాధించుటకే తాను సత్వరంబుగఁ బయనమై ఖానునితోఁ దమపై కొండెములను గల్పించి చెప్పి యాతని నాగ్రహపరవశునిగఁ జేసెను గాన మీరిప్పు డాతనిఁ జూడఁ బోయిన నాతఁడు మిమ్ముచితరీతి గౌరవింపకున్న చెట్టపుట్టు నని సభాసదులునుడివిరి. గాన సర్వపరాసుసైన్యాధ్యక్షులగు గోరుందొరవారు బందరుపట్టణముననున్నవారు. వారు మన లను రాజును లెస్సగా నెఱుంగుదురు మనకు నతనికిఁ బరస్పర వైరము గలదనికూడ వారి కెఱుక. గోరుందొరవారు మనల నెఱిఁగినట్లు బుస్సీదొరగారుగాని సాహేబుగారుగాని మనల నెఱుంగరు. వారు క్రొత్తగావచ్చిన వారలగుటచేత వారి నీ రాజు మాయలఁబన్ని తనవలలో వేసుకొనియెను. కాని మనము గోరుందొరవారి కీయుదంతమంతయును దెలియఁజే సినచో నాతఁడొకయుత్తరమును బుస్సీదొరకు వ్రాసిన సం తయుఁ జక్కఁబడునని రాజు నిశ్చయించి పంతెన బుచ్చన్న గారిని బిలిచి మీరు బందరుపురంబున కేగి యీకార్యంబు సఫ లంబు చేసుకొనిరండని నియమించెను. మఱియును చెలికాని వెంకటాద్రియణింగారిని, దామెర్లధర్మారాయణింగారిని బిలిచి మీరిరువురును బోయి బుస్సీదొరను హైదర్జంగును దర్శించి శాంతవచనంబుల యుదంతమంతయు విన్నవించి రండని పంపెను. మఱియును గోరుందొరవారివద్దనున్న కార్యనిర్వా హకుఁడగు మద్దాల రెడ్డినాయుఁడు హైందవుఁడగుటచే

వాఁడు తమకార్యంబులఁ బొత్తొనరించునను నమ్మకము వారి కధికముగఁ గలిగెను. రాజమహేంద్రవరమునుండి ఫరాసుసేనావారను ముందుమకామునకు సాఁగిపోయెను. కాని రావువారిజాడ యేమియును గనఁబడదాయెను. కావున వారు వైరభావమునే పూనియున్నారని నిశ్చయించి యుద్ధమే కర్తవ్యమని తలంచి కొంతసైన్యము నడవిదారిని బొబ్బిలి కేగుటకు దారిచేయవలయునని ఖానుఁడు నియమించెను. ఈ యుదంతమంతయుఁ దనచారులవలన విజయరామరా జాలకించి తనసైనికుల కొందఱను చాటుతోవల నాయరణ్యమున కంపి దొంగపోటున దొరలసైన్యమును జంపించెను. చంపఁబడినస్థలము బొబ్బిలివారిరాజ్యములోని యడవి. చంపినవా రెవరైయుందురు? దూరముననున్న విజయనగరమువారి సైనికులువచ్చి యాసైన్యము నేలచంపుదురు? మఱియు నాతఁడు దొరలకుఁ బ్రాణమిత్రుఁడుగద! అంతటిపని నేల చేయఁ దలంచును? గాన నిది బొబ్బిలివారొనరించిన ఘాతుకమే యని హతశేషులనుకొనిరి. పంతెనబుచ్చెన్నగారు కతిపయప్రయాణంబు లొనరించి బందరుపురంబు ప్రవేశించి తగినసమయంబుగాంచి ముద్దాలరెడ్డినాయుని దర్శించి యాతనితో నుదంతంబంతయు విన్నవించెను. రెడ్డినాయుఁడెంతయుఁ జింతించి బుచ్చెన్నగారిని వెంటఁగొని గోరుందొరవారి దర్శనము చేయించి యీయుదంతమంతయు వినుపింప నాతఁడా తురక

రాజువలన 12లక్షలులంచమునుగొని యీపన్నాగమును బన్నెనని నిశ్చయించుకొని తురకను నిరసించుచు రావువారిని బ్రశంసించుచు రాజును దూలనాడుచు రావువారలజోలికి బోరాదని యొకయుత్తరమును వ్రాసి లూయీమార్టెనను నొక ఫరాసుసైనికుని చేతికిచ్చి బుచ్చెన్నగారినిగూడ నాతనితో నంపెను. కొన్నిదినములకు వారు పెద్దాపురమును జేరి యచటనున్నదొరగారిసమయ మారసి హైదరుజంగును జూడకయే యాదొరను దర్శించి యాయుత్తరమొసంగిరి. బుస్సీదొరగారా యుత్తరమును జదువుకొని నిజముగఁ దన్నాతురక మోసగించిననియే తలంచి యాతనిఁ బిలువనంపి యాయుత్తరమును జూపించి పరుషోక్తులాడి రావువారితోఁ బోరుకూడదని మందలించెను కాని యాతురక లంచము పుచ్చుకొనుట కల్లయగుటచే నాతఁడాయంశమును దొర కిదివరకే విన్నవించుటచే గోరుందొరవ్రాసినయావిషయముమాత్రము సత్యమని తోఁచుచుండెను. ముద్దాలిరెడ్డినాయుఁడే బొబ్బిలివారివలన లంచముపుచ్చుకొని యిట్లు లేనిపోనినేరములు తనపైఁ బెట్టి లేనిపోనియుత్తరము గోరుందొరచే వ్రాయించెనని యాఖానుఁడు నిర్భయముగ వాదించుచుండెను. వీరిట్లు ముచ్చటించునంతలో నడవిలో వధింపఁబడిన సైనికులలోని హతశేషులు కొనప్రాణములతో వచ్చి దొరను, ఖానుని దర్శించి బోరున నేడ్చుచుఁ దమదురవస్థయంతయును విన్నవించిరి.

తప్పక యీపని బొబ్బిలివారే చేయించిరని మొల్లవారు నేక
గ్రీవముగ నిర్ధారణచేయుటతప్పనిసరియయ్యెను. కాని నంత
వరకున్న సందేహముననూఁగులాడుచున్న దొరకుఁగూడ బొబ్బిలి
వారు రాజద్రోహులను గట్టినమ్మకము కలిగెను. ఈకలవర
మంతయునుగని యిఁక తమయుక్తినిష్ఫలమనియునుయుద్ధము
తప్పదనియును దలంచి బుచ్చెన్నగారును మన్నెను దొర
యును వెడలిపోయిరి. బుస్సీదొర యుద్ధమవశ్యకర్తవ్యమని
ముమ్మాటికి నాజ్ఞయొసంగి తానుతూఁగులాడుటచేఁ జింతా
కులుఁడగు హైదరుజంగు నుచితవచనంబులనగ్గించి వెడలిపో
యెను. తనయాజ్ఞ నిరాకరించుట దర్శనంబునకు రాకుండుట
పైక మంపకుండుట ప్రత్యుత్తరమైన వ్రాయకుండుట సరి
గదా తానులంచముగొని దుర్నయుఁడయ్యెనని బందరునకేగి
ఫితూరిచేసి గోరుందొరగారిచే లేఖ వ్రాయించి తనకుఁ దె
లియకుండఁగ రహస్యముగ దొరకొసంగుట యన్నిటికంటె
హెచ్చుగ తమసైన్యంబుల రూపుమాపుట చిరకాలము
నుండియు నత్యధికమగు స్వామిభక్తితోఁ దానొనర్చుచున్న
సేవను విశ్వాసమును మఱచి గోరుందొర లేఖను జూచినంత
మాత్రమున మంచిచెడ్డల విచారింపక బుస్సీదొర తన్ను
నిందించుటను దలంచి హైదరొంటరిగఁ గూర్చుండి యాగ్ర
హపరవశుఁడై తన్నుఁదాఁ దెలియకున్నతఱిని బొబ్బిలినుండి
యిరువురు రాయబారులు మీదర్శనంబునకువచ్చి ద్వారము

కడ నున్నారని పరిజనుఁడు పలికినపలు కగ్నిపైగుగ్గిలముతాఁకి
నట్లయ్యెను వచ్చినవారిరు చెలికాని వెంకయ్యగారును దా
మెర్ల దమ్మన్నగారును నని మాచదువరులు తెలిసికొనియే
యుందురు. మిక్కుటమగుకోపముచే నోట మాటరాక కంద
గడ్డవలె నెఱ్ఱఁబారిన మోముతో నగ్నికణములు గురియు
చున్నవా యనునట్లున్న నేత్రములతో ముడివడినకనుబొమలతోఁ
గంపమొందుచున్న శరీరముతో మూర్తిమంతమగుక్రోధదేవత
వలెనున్న నాహైదరుజంగు తమకంటఁబడినంతనె వారించుక
సందేహించి యిట్టివానితో నెటుల మాటలాడ నగునని తలం
చిరిగాని రాజాజ్ఞ నడిపితీరవలయునని వారతిశాంతముతోడను
వినయముతోడను, దుష్టునకు వందనమాచరించిరి. కాని
యాతఁడు వారియించుకంతయు నాదరింపక నేను వినను. మా
సేనలనేలచంపితిరి. నాపై నేలఫితూరిచేసితిరి మాయాజ్ఞల
మన్నించి మీ రాజేల రాలేదు? కాన మీలొక్కనినైన
నైనఁ గోటలోనుండరాదు తక్షణమ ఆలుబిడ్డలతోఁ గోట
విడచి పోవలయును లేకున్న దారుణరణంబున మిమ్మందఱుఁ
దునుమాడెద నని భయంకరముగ నుడివెను. వారాతనియా
గ్రహవాక్యంబుల కలుకఁజెందక కార్యసాఫల్యము నపేక్షించి
తమకును వారికిని పుత్త్రజనకభావంబు కల్పించి వివాహముల
తొందరచే మారాజు మొదట దర్శనమునకు రాలేదు పిమ్మట
మాబలవద్విరోధియగు విజయరామరాజు మీచెంతఁజేరి

మాపైఁ గొండెములఁ జెప్పి మీకు మాపై నాగ్రహము గలిగిం
చెనని తెలియుటచే మేమిప్పట్టునఁ దమసన్నిధికివచ్చిన నుచిత
రీతిని మీరు గౌరవింతురో లేదో యనుసందియంబున మా
రాజు వెనుకదీసెను గోరుందొరవారు మాకత్యంతహితు
లును మమ్ము మెన్నగ నెఱింగినవారును మాకును రాజునకును
గల విరోధముసంగతి తెలిసినవారు నగుటచే వారిచే మీ
పేర లేఖవ్రాయించిన మాపై మీకనుగ్రహము కలుగఁగల
దని మేము వారిసన్నిధి కేగితిమిగాని మీపైఁ గొండెములు
చెప్పవలెనని కాదు. మీసైన్యములను మేము చూడనేలేదు
మేము వారిని జంపించితిమనుట కల్ల. ఈనేరము మాపైనిద్రోసి
మీకు మాపై మరింతయాగ్రహము కలిగింప నారాజే యిట్టి
పనిఁ గూడఁ జేయించెనని తోఁచుచున్నది. మేము తరతరంబు
లనుండి యీరాజ్యమును బాలించుచున్నాము మీరు మమ్ము
కోటవిడిచిపొమ్మనుట న్యాయము గాదు. మాకల సామ్రాజ్యము
మా రాజునకు గోలొసంగ నభయుంబొసంగిన నాభూపతి
మీదర్శనంబున కిప్పుడె కదలి రాఁగలఁడని పలువిధంబుల వ
క్కాణించిరి. గాని దాని కాతురుష్కుఁడావంతేనియు నంగీకరిం
పక మిమ్ముఁ గొట్టి యీకోట విజయరామరాజున కిచ్చెద
ననుటచే నసహాయప్రతాపధనులగు నావెలమవారు తమపౌరుషం
బునకు లోటులేనిరీతి గంభీరముగఁ దాము యుద్ధమునకు
సిద్ధముగ నున్నామనియుఁ దమ్మందఱఁ జంపిగాని కోటను వశ

ము చేసుకొన సాధ్యముగాదనియు జయాపజయంబులు దైవా
ధీనంబులనియును బలవంతులమని న్యాయమును వీడి యన్యా
యమున కొడిగట్టుట దివాణమువారికిఁ బాడిగాదనియును
నుడివి యాతఁడందులకాగ్రహించి వారిని జంపింప నుంకించు
నంతలోఁ దమఖడ్గంబులపసకొంత చూపించి తప్పించుకొని
పోయి స్వబలంబులం గలసికొని మరలిపోయిరి.

ఆరవప్రకరణము.

పంతెనబుచ్చెన్నగారంతఁ బూర్వమె రాజునంతికమున
కరిగి జరిగిన యుదంతమంతయు నెఱింగించునంతలో రాయ
బారులు వచ్చి యుద్ధమే కర్తవ్యమని రంగారావుగారితో
మనవిచేసిరి. నిష్కారణంబుగ యుద్ధంబు సంప్రాప్తమగుటకు
రాజు మిక్కిలి చింతించి తా మజాగ్రత్తగనుండిన తరుణము
నుగనిపెట్టి తమవిరోధి రాజీకుతంత్రమంతయును నడిపించి
తమకును దివాణమువారికిని బలవద్విరోధమును గలిపించెను
గద యని యాతఁడు కడుఁ దడవు విచారించెను. యుద్ధము
కాకుండ సంధి యొనఁగూడునట్లు చేయఁబడిన ప్రయత్నము

లన్నియు నిష్ఫలములైనవి. కాన నాతఁడు సంగ్రామంబు తప్పనిసరియని కృతనిశ్చయుఁడై వివాహంబునకు విచ్చేసిన బంధుకోటి నవలోకించి మాకిప్పు డనిసేయక తప్పదు. గాన మాతో పోరుసకాయత్తంబుఁగాఁ గోరువారిందు నిలువుఁడు. తక్కిన వారు తమతమ నెలవులకు శీఘ్రము గుట లెస్స, కానున్న నేవేళ శత్రుసైన్యంబులు చుట్టుముట్టునో మీరట్టియెడ నిందు చిక్కఁబడి మడియుట తటస్థించు" ననినుడివెను" మహారాజా సకల రాజ్యవైభవోపేతులగు మీరే సంగరంబున కాయత్తమగుచుండ నిఁక ప్రాణంబుల కాసించి వెనుదీయువా రిందొకరుందురా. మేమందఱము గూడ మీతో పాటు సమరమునకు సర్వసిద్ధముగా నున్నామని యా వెలమవీరు లందఱేకగ్రీవముగ నుడివిరి" శత్రుసైన్యంబుల ధాటికి మొదట రాజాముకోట యగ్గముకాగలదు వారా కోటను బట్టుకొనినచో మనము వారికి లొంగిపోవుదుము కాన నా కోట కాపాడుట కేరిని బంపిన బాగుండు" నని ప్రభుండడుగఁ దాండ్రపాపయ్యగారి నటకనుపుట సముచితమని ప్రధానుఁడు నుడివెను" బావా! పాండవహితంకరుండగు శ్రీకృష్ణునివలె నీవు మాకందఱకు నాధారమైయున్నావు. మన రాష్ట్రంబునకు ముఖద్వారమనందగిన రాజాముకోట విరోధుల చేతఁబడెనేని పిమ్మట కార్యము దుర్ఘటమగును గాన మీరా కోటను సర్వప్రయత్నంబులఁ గాపాడవలయును గాన మారుపలుకక తగినసైన్యం

బుతో శీఘ్రంబుగఁ గదలిపొం" డని రాజాజ్ఞాపించెను మహారాజా మీయానతి జవదాటరానిదగుట సత్యముకాని యే కారణముననో మిమ్ము విడనాడిపోవుటకు నా మనంబొప్పకయున్నది. మీచెంతనే నిలచి చేతనగువరకు నాచేతి బలువు చూపి వైరులరూపుమాపుటొండె మీచరణసన్నిధానమునను మరణంబునొంది వీరస్వర్గము చూరఁగొనుటొండె గాక యొండు కార్యమునకు నా మానసం బీకొనుచుండుట లేదు. దీనిన విధేయత యందేవర భావింపకుందురని ప్రార్థించెద" నని యా బిరుదు మగఁడు సాతాపితసాష్టాంగుండై విన్నవించెను. "పాపయ్యబావగారు మీకు మాయందుగల యనురాగాతిశయంబున కెంతయు సంతసంబు గలిగినది. మిమ్మొడబాయవలసి వచ్చినందులకు మాకు నెంతయుఁ జింతగనే యున్నది కాని హృదయదౌర్బల్యసూచన కిది యదనుగాదు. మనలోని ప్రధానవీరుఁడు రాజాముకోటను గాపాడ నరుగుట యత్యావశ్యకము. మనలో నందుకుఁదగినవారు మీకన్న నొరులేరును లేరుగాన మీరే యక తప్పద" ని భూకాంతుఁడు ఖండితముగ వచింప జేని నెడఁబాయవలసివచ్చెనుగద యను నుమ్మలిక నెక్కుమ్మడి రెండు కన్నుల గిరగిరం దిరిగిన యశ్రుకణంబుల నరచేతుల నప్పళించుకొనుచు "రాజాజ్ఞ శిరసావహించి నేనిదిగో పోవుచున్నాఁడ" నని యాతఁడు సముచితగతి వారివద్ద సెలవు గైకొని సభాస్థలి విడచిపోయెను. పిమ్మట

కోట శత్రువులముట్టడికి లొంగకుండునట్టి కట్టుదిట్టములు వెంటనే జరుపఁబడుట కాజ్ఞాపించి కోటవెలుపలను లోపలను చుట్టును ద్వారములకడను నిలిచి శత్రువుల నెదిరింపఁగలబలముల సిద్ధముగానుంచి వానికిఁదగిన సేనానాయకులను సర్వసేనాధిపతిని నియమించి సమరమునకుసర్వసిద్ధమొనరించి శత్రువులరాక కెదురుచూచుచు వెలమవారు సన్నద్ధులై యుండిరి. కాని పాపయ్య రాజామున్కోట నున్నాఁడన్న సన్న యెటులనో తెలిసికొని విజయరామరాజు తానంతకుమున్నె యుద్ధము నిశ్చయింపఁబడినదని విని తనసైన్యములతో ఫ్రెంచివారిని గలుసుకొనియుండుటచే మామూలుమార్గమును దప్పించి యడవిదారిని సేనల నడిపించి యర్ధరాత్రమునకుఁ బెడత్రోవను బొబ్బిలివచ్చి చేరి తెల్లవారువరకు కోటనలువంకులముట్టడి సాఁగించెను. ఫ్రెంచివారిసైన్యమును విజయనగరము వారిసైన్యములను గలసి యపారమై నేలయీనినట్లెక్కడఁజూచినఁ దామయై నడుగిడ నెడములేకుండ బొబ్బిలికోట చుట్టును నిండియుండిరి. వీరిట్టుకపటోపాయంబు పన్నుటచే వీరిరాక పాపారాయున కావంతయును దెలియకపోయెను. కోటలోనివారు వేకువ వారిరాక కనిపెట్టి యెట్టులైన నీవార్త యావీరవరేణ్యున కెఱుకచేయవలయునని యెన్నియో ప్రయత్నముల నాలోచించి చివర కిరువురుశూరులరప్పించి వారి కాఁడువేషములువేయించి రొట్టెలమ్ముకొనువారివలె సైన్యమును దాటి

యావలకుఁ బోవునదియని వారినంపిరి. రాజు నానతిశిరసావహించి వారటులనే తమయాయుధముల లోన నొడ్డాణములవలె నమరించుకొని చెక్కిలను కాసికోఁకలనుబిగించికట్టి పైనఁ గృత్రిమకాంతావేషంబుల సమర్చుకుని రొట్టెల నమ్ముకొనుచు ఫారాలనన్నిటిని దాటిపోయిరిగాని దూరమున మఱియొకఫారాకూడ కలదనియెఱుఁగక జాగరూకతతో మెలంగకురచుటచే వారచట నిరోధింపఁబడిరి. తమగుట్టు బట్టబయలైనదనియుఁ దమ్మిఁకవిరోధులు ఘోరమరణంబునకుఁ బాలుచేయుదురనియును వారు గ్రహించినంత నేతటాలున నడుముకట్టున దాచియుంచిన పటాకత్తులను జేతఁబూని సైనికులపైకదిసి నలవియగునంతకుఁ బోరుసలిపి ప్రాణంబులవిడిచిరి. కాని వైరులచేఁ జిక్కి నీచమరణంబునకుఁ బాలుగాలేదు. కాఁదలఁచిన దెటుల జరిగిన నాకబురు మాత్ర మాపాపారాయనికిఁ దెలియనే లేదు కోటలోనుండి వీరులొక్కొక్కరే తమసైన్యంబులతో బయలుదేఱి శత్రుసైన్యమున నురికి లేళ్ళపిండును చెండాడు సింగముల భంగి నొక్కరొక్కరు లెక్కకుమీఱిన సేనల నేలపాలొనరించుచు వర్షధారలవలె పైఁబడుచున్నఫిరంగిగుండ్ల కోహటింపక యాహవమునసలిపి తమ ప్రాణంబులఁగోలుపోయిరి. క్రమక్రమంబుగఁ దురకలును పరాసులును త్రోపుడువెట్టి ప్రాకారంబులఁ బడఁగొట్టి బురుజులపై కెగఁబ్రాకి విక్రమింపసాగిరి. దానినంతయు నవలో

కించుచున్న భూపతి పాలికలన తనచూపుఁ బఱపి తనకై యసువులంగోలుపోయి పడియున్న వీరవరేణ్యుల కళేబరంబులును వారిచే హతులైన శాత్రవవీరుల మేనులును గాకఘూకాది శకుంతతతులచే చీకాకునొందింపఁబడి భీభత్సంబుగఁ బడియున్న చందంబంతయుఁ గనినంత నంతరంగంబున సంతాపం బాతకంత కినుమడింప నిజబలంబులచే రూపుమాపఁబడుచుండియు నపారమై పైపైఁ బెరుగుచున్న విరోధిసేనల బలుపును దినదినంబును క్షీణించుచున్న నిజబలంబుల హైన్యంబును దిలకించి పాపారాయనిరాకయెడ నిరాసఁజెంది వైరులకు జయంబును దమకపజయంబును నిశ్చయము చేసుకుని కొంచెముదూరమున నిలువఁబడి పోరుసలుపుచున్న చెలికాని వెంకయ్యగారిపై నశ్రుజలపూరితంబులగు లోచనంబులఁ బరప నాతఁడు తటాలున తేనిదరిఁజేరి వినతుఁడై నిలువంబడియె. "వెంకయ్యగారూ దాచిన లాభము లేదు. మీరును నామాట కాదనఁజాలరు. వైరులజయించునాస. మనకిఁక నడియాస. మనమిప్పటికిన నుపేక్షించినచోఁ గాంతల కమానుషము తటస్థింపక మానదు. దాడి నడిపించినవాఁడు చిరతరప్రవర్ధమాన మహావైరదందహ్యమాన మానసుఁడగు విజయరామరాజు. దాడి వెడలినవారు కరుణాలేశరహితహృదయులగు అకుతురకలు, మొరకు పరాసులు వారి నాయకుఁడగు తురుష్కుఁ డుచితానుచిత పరిజ్ఞానశూన్యుఁడై "విన్నన్న చెప్పినదే వేద" మని యా విజయ

రాముఁడా జెంత చెప్పిన నంతియే చేయువాఁడగు నున్నాఁడిఁక సర్వసర్వంసహాధీశ్వరుఁడగు బుస్సీదొర యాతురకమూల కడుగుదోటడు గాన నిట్టి వారు మనపై దయఁజూపుదురని గాని న్యాయబద్ధులగుదురుగాని మనము కలనైనఁ దలంపరాదు. మనకనుల యెదుటనో మనమరణానంతరముననో మన యంతఃపురకాంతలరాతుల పాల్పడి మానుషంబులఁ గోల్పోయినచోఁ గలుగు నపకీర్తి స్వచ్ఛముగ వెలమకులంబున కంతటికిని మాపరాని మచ్చయగును గాన మన మిప్పుడొకించుక ధైర్యమును వహించవలెను. మోహము వదలించవలెను. జరిగెడు విధానమిట్టిదనియు రానున్నగతి యిట్టిదనియుఁ దెలుపుడు చేసినంతనె మానుషమే ప్రధానముగ జీవించు వెలమ కాంతాతిలకంబు లన్యహస్తంబులఁ బడుట కంగీకరింపక స్వహస్తంబులనె గతాసులగుట పరిశస్తంబని తప్పక మన కార్యంబునకనుకూలింతురు గాని దీనికిఁ దగినవారు మీకన్న నొరులు లేరు. శుద్ధాంతమునకేగ నితరు లసమర్థులు. సర్వవిద్యాప్రవీణయగు రాణిని దర్శించి మీ యుదంతంబు సాంతంబుగ నెఱుంగఁ జేసినఁజాలును వేయేల నంతిపురంబు నిర్మానుష్యంబగునంతవరకు మీరు నాయంతికంబునకు రాఁజనదు. ప్రాణంబుల స్వహస్తంబుల బాపుకొనలేనివారల నెల్ల స్త్రీహత్యాపాపమని వెనుదీయక మీ ఘనతరాసిపాలు చేసి మరి వచ్చునది. మిమ్మిట్టి నీచకార్యంబునకుఁ బంపవలసివచ్చినందుల కెంతయుఁ

జింతించుచున్నాఁడ. మిమ్ము శీఘ్రముగఁ జూడఁగోరెద. నిముసము దఱసిన నేమిప్పుట్టునోయని నేనెంతయుఁ గొందలంబు నొందుచున్నాను. మీరతిశీఘ్రంబుగ నీకార్యంబొనరించి నా చెవినివేసితిరేని నేను నిర్విచారంబుగ రణరంగంబున భుజవీర్యంబున కనుగుణంబగు విధానం బొనరించి నా కథతుద ముట్టింపఁదలంచితిని, మీకీపనితగనిదైనను మీరు నాపలుకులకు మారు పలుకవలదు. శీఘ్రంబ కదలిపొండని తేఁ డానతి యొసంగ నాతనిపలుకులవినుచున్నకొలంది కొలందికి మీరుచుఁ బొంగలిపొరలి వచ్చుచున్నదుఃఖము నాపుకొనఁజాలక యూపుకొనుచు సంతతధారగాఁ గారుచున్నకన్నీటిని వారింపనేరక యవనతవదనుఁడై ఖండితముగఁ బలుకుచున్న యేనిపలుకులకు మారుపలుకుటకు నోరురాక యాతనిమోమువంక తేరిచూడనైన మోముచెల్లక దేవరయానతి చెల్లింప నేఁగుచున్నాఁడనని చేసన్నచే నెఱిఁగించుచు నావీరుండట్టె యంతిపురిత్రోవఁబట్టి పోవుచు నిర్జనంబగు నొక్కమందిరంబున నేలపై వ్రాలి భోరునఁగొంతసేపేడ్చి తన్నోదార్చువా రెవ్వరును లేనికతంబునఁ దన్నుదానె యూరడించుకొని మెల్లమెల్లన మల్లమాంబ మందిరంబున కరిగెను.

ఏడవప్రకరణము.

“ఆహా! దైవ మెంతటిదుర్దశను మనకుఁగలిగించెను మాకెట్టిచెట్ట వాటిల్లినను మేలెయగునుగాని నిష్కారణంబుగఁ బెండ్లివేడుకఁ జూడవచ్చిన యీబంధుమండలి కంతకునుగూడ మాకారణంబున నీఘోరవిపద్దశ చేకూఱినాయెఁగద! దైవమునకు మేమెట్టియపకార మొనరించితిమో కదా! కాకున్న నిరంతరము తనపాదసేవఁ జేయుచు గోభూసుర హితంబుగ సాధు సజ్జనానుకూలంబుగ న్యాయహితంబుగఁ బ్రజాపరిపాలనం బొనరించుచున్న నిజభక్తుఁడగు నారంగారాయనృపాలునిపై మాయిలువేల్పగు శ్రీసీతారామమూర్తికి జగన్మాతయగు నా జానకీదేవికినిగూడ నేలకరుణ కలుగదాయెను. నావెఱ్ఱియేగాని వారేమిచేయుదురు! కర్మసూత్రంబునఁబడి లాగఁబడుచున్న మాకాసర్వేశ్వరుఁడు వేఱుదారి నేరుపరింప మేమొనరించిన విశేష మేమున్నది. ఎప్పటి కెయ్యదిప్రాప్తమో దానిననుభవించియే తీరవలెను. కటకటా! యెచ్చటఁ జూచినఁ బచ్చని తోరణములు మెచ్చోదవించుచునే యుండెనే! అయ్యో! యెంతలో నెంతపుట్టినది. ఇరువీడులంగల మేటిజోదులు ఘోరముగఁ బోరి మేనులు దొఱఁగుచున్నవారనివినినకొలంది నా మనంబు మిక్కిలి చలించుచున్నది. ధైర్య మిసుమంతయు

నిలువకున్నది. కటకటా! దైవమా! నాకెట్టిగతి వ్రాసితివో కదా. నే నేసిముసమున నెట్టిమాట విందునో కదా. తండ్రి! ఆఁడుదానికి కైదువతనంబుకన్న భర్తకన్న, ముందుకలిగెడు పుణ్యస్త్రీ మరణముకన్న, భర్తపదారవిందధ్యానముకన్న, తత్పాదసేవాపరత్వముకన్న, తత్కటాక్షపాత్రతకన్న, నాతని యనుగ్రహముకన్న, నాతనినోటితీయనిమాటకన్న, నాతని యనురాగసూచకమందహాసముకన్న, కోరఁదగినదేమున్నది? మహాత్మా! నీకటాక్షమున నాకన్నియును గలవుకాన నిపుడు కూడ నాకెట్టి లోపమునుగలిగింపకుము. జగదీశ్వరా! అమంగళము నుచ్చరింప నోరాడకున్నది. నాకు పుణ్యస్త్రీమరణమును ప్రసాదింపుము. నే నిదిగో సిద్ధముగా నున్నాను. అని యిటులంతిపురంబున నొంటరిగఁ గూర్చుండియున్నరాణి మల్లమ్మదేవి యుద్ధవార్తలను విని విచారించుచుఁ బరాకుగా నుండఁగ వెంకయ్యగారటకువచ్చి యాపరమపతివ్రతనుజూచి నంతనే యంతవఱకు బిగ్గఁబట్టినదుఃఖమంతయు ద్విగుణీకృతమగునట్లు "తల్లీ! మనకెంతగతిపట్టె!" యని వావిడిచి ఏడువ సాఁగెను. పరాకుగానున్న నాతరుణీమణి యదివఱకాతనిఁ జూడకుండుటచే నారోదనధ్వనివిని త్రుళ్ళిపడి లేచి తన యెదుటరూపొందినశోకదేవతవలె నేడ్చుచున్న యాశూరాగ్రేసరునిఁ దిలకించి తనప్రాణనాథున కేదియోయాపద తటస్థించినదని తలంచి కత్తివేసిన నెత్తురులేనిచందమునఁ దనమొగము

వెలవెలఁబోవ మూర్ఛాపరవశయై చెంతనున్నకంబమునూఁతఁగొని క్రిందఁబడకుండ నాఁపుకొని మాటాడఁదలంచియు నెలుఁగెత్తలేక కొంతవడి ప్రతిమచందంబున నట్టులే నిలువఁబడి యెట్టకేలకు ధైర్యమునుఁ దెచ్చుకొని "బొబ్బిలిబెబ్బులి సేమంబుగ నున్నవారా" యని హీనస్వరంబున నడిగెను" తల్లీ! యింతవఱకాభూకాంతుఁడు సేమంబుగ నున్నవాఁడు"నుపలుకాతనినోట వెలువడునంత నామానవతీమణి తనమానసవీధిని బ్రకాశించు సర్వేశ్వరునకు ముకుళీకృతనేత్రయై వందనసహస్రం బాచరించెను' అన్నయ్యా! యిప్పటి కీచల్లనివార్త నాచెవుల వేసితి విదియే పదివే లిఁక నేది యెట్లైనను నాకు విచారమావంతయును లేదు. నేనంతయును వినుటకిదివఱకే సిద్ధపడి యున్నదానను గాన నాలసింపక శీఘ్రంబ మీరాకకుఁ గతంబెఱింగింపుఁడని యడిగెను" ఓసాధ్వీమతల్లీ! చెప్పుటకేమున్నది జయముజయమని పలుకవలసినయోగ్యత నా నాలుకకుఁ గలుగలేదు. సర్వసేనానాయకులును మేటిమగలగు వీరభటులును రణరంగంబున శత్రుసేనల భంగంబు నొందించి పరాసులభీకరాగ్నేయ యంత్రంబులముఖంబున వెడలుబడబానలతుల్యములగు నగ్నిజ్వాలల కాహుతులై యాయసగోళంబులు హృదయపుటంబుల వ్రీల్ప వీరశయనంబుల నొరిగి వీరస్వర్గంబు చూఱఁగొన నేగియున్నారు. మహావీరులగు వేంగళరావుగారు మాత్రము మధుపర్కములతో

డను గరకంకణములతోడనే వీరకంకణధారణ మొనరించి శత్రుసేనామధ్యంబునఁ జొరంబడి యొక్కొక్కవ్రేటునకు వేలకొలంది పరాసుపారశీకభటుల జమునిలోకంబుఁ జేరం బుచ్చుచు శత్రుసైన్యంబు పటాపంచలుగావించుచు రణ రంగంబు బట్టబయలొనరించుచు వియచ్చరులకైన తేరిచూడ రానివిధంబున భీకరంబగు రణంబొనరించుచున్నవారు. మహా రాజట్టియెడ నన్నుఁబిలచి యంతిపురంబునకేగ నియమించెను. మనబలంబు లతిదారుణంబుగఁ బోరుచున్నను శత్రుసైన్యం బులు కోట్లకొలంది రూపుమాయుచున్న నదియేమివింతయో కాని నంతములేనిరీతి యనంతములగువారి బలంబులు నూత నంబుగ మఱలరణరంగంబునఁ జొచ్చి మనయోధులఁ జుట్టు ముట్టుచున్నవి. మనవీరులకన్న నూపిరిపుచ్చుకొనుటకైన నవ కాశము లేకున్న దాని నవలోకించి తన మనంబు విజయ శంక వెడమ భూకాంతుఁడు ననునిటుఁబంచె నయ్యో నేనువ చ్చినపని నేమని చెప్పఁగలను? అన్నయ్యా! నాకంతయు ను తెల్లమైనది. నాథునితలంపు నాతలంపు నొక్కటియే యైనది. ఆదైవము మాకిట్టి దారుణమగు సంఘుబలవన్మరణము విధించి యుండిన తప్పునా? తప్పింప నెవరితరము? నే నిఁక నాలసింప రాదు. నే నింతవట్టునకు ధన్యురాలనే గావున నేపాపపు మాటయు నాచెవినిఁబడకుండఁ దరలిపోవుచున్నాను. అ య్యయ్యో! నిన్ననే పెండ్లికొడుకైన వెంగళరాయుఁ డెంత

దారుణస్థితిలోనున్నాఁడు భగవంతుఁడాతని రక్షించుగాక. చెల్లెలా! నీకప్రఖ్యాతి యేదియునురాకుండుగాక. నీసౌమాం గల్యము భద్రమగుగాక. నీనాథుఁడు చిరాయురోపేతుఁడగు గాక. తల్లీ! కటకటా! నిన్ననే పెండ్లికూఁతువైన నీకెంతలో నూతేండ్లునిండినవి. పచ్చనిబట్టలతోడనే చిచ్చుఱుకుగతి తట స్థించెనుగదా. దైవమా! తొల్లి రాజపుత్రవీరులు బల్లిదంబగు కయ్యంబుల నరాతివీరులతోఁ బోరుసలిపి తమప్రాణంబులఁ బాయనున్నతఱి వీరమాతలును, వీరపత్నులు నగునావరపతి వ్రతలు తురకలవలనఁ దమకవమానము కలుగునని వెఱచి జోహారుసలిపి తమశరీరంబుల వీతిహోత్రున కర్పించిరని చదివినప్పు డట్టిగతియె మఱల నట్టికారణముననె మాకుఁ గూడ పట్టునని నేను తలఁపకపోతినిగదా. హా కుమారా! రాకుమారా! నీగతియేమగునోచిఱుఁతప్రాయంబుననెతలిదం డ్రుల కిరువురకును దూరమగుగతి నీకావిధాత వ్రాసెనా? కన్నతండ్రి! ఎల్లవిధంబుల మరణంబునకు సంసిద్ధనై యున్న నాకు నీతలఁపు యుల్లమునఁ బొరినంతనె మరణమన్న భయ మగుచున్న దేమిరా తండ్రీ! దైవమా నాకిం కెక్కడి జీవితాశ అయ్యో! వెంకయ్యగారు! నే నాకుమారునిమోము చూచిన ధైర్యము నిలుపఁజాలను. కాన నామనవి వినుఁడు. నాచెల్లెలు చామర్లకోటలోనున్నది. ఎటులైన వానినటకుఁగొనిపొమ్మని దాసితో నావలుకులుగాఁ దెలుపుఁడు. నాకు సెలవొసంగుఁడు.

మీ రిందే యుండి చూచుచుండుఁడు. నే నిట్టి యకీర్తిగతి వట్టు ననితలంచి ప్రాణనాథుని యాజ్ఞనతి రాకముందే సర్వమును సిద్ధము చేయించితిని. దారుణాగ్ని జ్వాలలాలసంబున కెగయుతటీ మీరు లోనికి రండు. నేనాతనికిఁ బ్రథమకబళంబ నయ్యెద ననంతరము తమంతఁ దమ్మాత్మకృశానునకు వశంవదలగనొనరిం పఁజాలని మందభాగ్యలెవరైన నున్న వారిని మీరు చనవు వనో బలిమినో యగ్నిముఖంబుననో ఖడ్గధారనో నన్నుఁ జేర బంపి పిమ్మట మీపనికి మీరు పొండు. ఇదియే నాకడపటి నమస్కారమని నానాథునకు విన్నవింపుఁడు. కన్నులారనొక్క సారి యామహారాజునుఁ జూడవలెనని నాకున్నదికాని నా కట్టిప్రాప్తి యీజన్మమున నికఁ గలుగదు. నాదివ్యమూర్తి నాహృదయఫలకమునం జిత్రింపఁబడియే యున్నదిదియే నా కడపటివందనమని నుడివి లోపలకేగి పరిజనులఁ బిలచి యగ్ని కుండమున నగ్నిఁ బ్రజ్వలింపఁ జేయుఁడని యాజ్ఞనిచ్చి యంతి పురమున నున్న కాంతామణుల నెల్లర రావించి ఓ మానవతీ మణులారా! మీరందఱు నామందిరమునకుఁ బరిణయంబుఁ బరి కింప నరుదెంచితిరి. పరిణయోత్సవ విలోకనానంతరము మీ కందఱకును గట్నములను గానుకల నిడి జయప్రదముగ మీ మీ నెలవుల కంపు భాగ్యము నానొసట వ్రాయఁబడలేదు. కాననే యీమహారణంబిట్లాకస్మికముగ నంప్రాప్తమయినది. వీరాగ్రగణ్యులగు మీప్రాణనాథులందఱును నానాథునికి

అయి సర్వసుఖంబులఁ బరిత్యజించి ప్రాణంబులకుఁ దెగించి వైరుల నెదిరించి ఘోరంబుగ పోరు సలుపుచున్నారు కాని శత్రుసైన్యంబులపారముగ వచ్చుచుండుటచేత జయముగలుగు ననునాశలేక ప్రాణనాథుఁడు నన్నుదివంబున కేగి తనరాక కెదురుచూచుచుండు మనది యని యాజ్ఞాపించెను. కాని యిదిగో వినుండు! విజయలక్ష్మి తమ్ముఁ జేపట్టిన తామనమ్మునఁ బరాసు పారసీకులొనరించు యమానుషమ్మునకుఁ బాలుగాకుండఁ బ తితపావనుఁడగు నీహుతవహునకు నన్నాహుతిఁ జేసికొనుచు న్నాను. మీరందఱీయగ్ని ప్రవేశోత్సవమునుగూడఁ జూచి యుచితగతి మీమానుషమ్ముల మీరే కాపాడుకొనుండని నుడువుచు నామహాసాధ్వి జ్వాలాముఖంబుల నాహ్వానంబొన రించువానివలెఁ బ్రజ్వరిల్లుచున్న హుతాశనకుండంబు సమీ పించునంత ఓతల్లీ! నీవే యగ్నిఁ జొరఁ బారుచుండ నిక నింట నుండి ప్రాణంబులకాశపడువారము మేమా? యని వారంద ఱైకకంఠ్యముగఁ బలికిరి. పిమ్మట నమ్మహాసాధ్వి తనయొంట నింటనున్న కాంచనాంబరాభరణంబులును ధనరాసులును దానపాత్రులగు వారందఱకొసంగి ముమ్మారు కుండంబునకుఁ బ్రదక్షిణంబొనరించి, నమస్కరించి, భర్తయే దైవమని భావించు పతివ్రత నేనైతినేని నిశ్చేతుకంబుగ మాకిట్టి యిక్కట్టు లం దెచ్చిపెట్టినయాతఁడవశ్యం బిందులఫలం బనుభవించుఁ గాక యని శపథోక్తినుచ్చరించుచు నారాయణనామస్మరణం

బొనరించుకొనుచు నగ్నికుండమధ్యంబున దుముకునంతఁ దోడ్తోన తక్కుంగలకాంతలందఱుం దురికిరి. మహాదారుణముగ మండుచున్న యాకుండమునుండి వెలువడినతుములమగునార్తధ్వాన మొక్కపెట్టున నెట్టిగట్టిగుండెగలవారినైన వికలస్వాంతులగా నొనర్ప సమర్థమై యుండెను. వెంకయ్య యావిహ్వలార్తధ్వని నాలించి సత్వరంబున లోనికురికి తా నేమి చేయుచున్నదియుఁగూడ నెఱుంగక సాహసింపలేనివారి నందఱ నందుఁబడఁద్రోసితానుగూడ నందు దుముకనున్నతఱి యాగోల విని యటకుఁ బరుగెత్తుకొనివచ్చినపరిజను లాతనిఁ బట్టుకొని లోనికిం గొనిపోయిరి. ఆతఁడువిగతచేతనుఁడై పడియుండ వారాతని మెల్లన ఱేనిసన్నిధికిఁగొనిపోయి యంతఃపురకాంత లొనరించిన యతిదారుణకార్యమును వెంకయ్యగారు చేయఁబోయిన సాహసంబును రాజుతో విన్నవించిరి. ఆఘోరవార్త విని రాజొక్కక్షణకాలము దుఃఖాతిశయమున నిరుత్తరుఁడై యుండెను.

ఎనిమిదవప్రకరణము.

రంగరాయనృపాలుఁ డంతలోననె తన్నుఁ దాఁ దెలిసి చెంతనున్నవారినందఱినీఁగలయఁబరికించినిట్టూర్పుఁబుచ్చికనుగొలకుల కాలువలై కారుచున్నకన్నీటిధారల నబ్బాయనిద్దు

దుడుచుకొనుచు ధైర్యకరుణారసంబులకుఁ బనయంగరంగంబు నఁగలుఁగుచున్నపోరపారముగాఁ గొంత సేపుకరుణారసమును మఱికొంత సేపు వీరమును పైచేయియగుచు మఱలఁ గ్రిందకుఁజూచుచుండ నాతఁడు వానిచేఁ గదలింపఁబడుచు నవి తన్నులాగుకొనిపోవునట్లెల్లఁ బోవలసినవాఁడగుచుఁ జూపఱు లితనిమానసస్థితి యిప్పుడిట్టులున్నదని నిర్ణయింపనలవికాని మనోవేదనమునుఁ బొందుచుఁ జాలసేపు శ్రమపడెను. కాని యాతఁడుపడినశ్రమ క్షణక్షణమునకు మాఱుచున్న యాతని ముఖభావంబులవలనను నాతనినోట వెలువడుచున్న రసప్రబోధితంబులగు ‘‘అబ్బా! అయ్యో! కటకటా, యిస్సిరో, ఛీ, సిగ్గుసిగ్గు. మొదలగు పలుకుల వలననుమాత్రమే చెంతనున్నవారు గ్రహించుకొనవలసి యుండిరికాని యింతకన్న నాతనినోట నేమియును వెలువడలేదు. కొంతసేపటికి ధైర్యమునకు సంపూర్ణవిజయము కలిగెను. గొంతెత్తిమాటాడు నవకాశమాతనికిఁ గలిగెను. ‘‘అయ్యో! వెంకయ్యగారు! నా మనోవేదనమిప్పటి కుపశమిల్లినది. నేనిఁక నిశ్చింతగా సంగరంబున నుఱకవచ్చును. రాణియును తక్కినకాంతామణులును గూడ వెలమకులంబున కెంతయు వన్నెవచ్చునట్లు ధైర్యసాహసంబులఁ బ్రకటించి కీర్తికాంతనుగరగతంబుఁగావించుకొనిరి. కాని వెంకయ్యగారూ! మిమ్మొక్కటి యడుగుచున్నాను. మోహావశంబని తలంపకుఁడు. సర్వంబును నాశసంబుచేసి ప్రాణంబు లచిరకాలంబునఁ బరిత్యజింపఁదలఁచిన నాకు మోహ

మున కవకాశములేదు. కానికుఱ్ఱవాఁడేమయ్యెను. తల్లివానిని గూడ తనతోపాటగ్నిదేవున కర్పించెనా? యని యడిగెను. "మహారాజా! మనయదృష్టము లింతటివిగానున్నవి. నే నేమియును మనవిచేయఁజాలకున్నాను. కాని పిల్లవానిని రాణీగారు తన యరణపుదాసి కప్పగించి యెట్లయినఁ జామలకోటకుఁ గొనిపోయి యటనున్న తమచెల్లెలి కప్పగించుమనిచెప్పుచున్న పలుకులుమాత్రము నా చెవినిఁబడినవి. దయామయుఁడగు శ్రీ సీతారామచంద్రమూర్తి పరమానుగ్రహమున వెలమ వంశాంకురము నిలుచుగాత! నాకు సెలవొసంగుఁ డదే పారసీకులు మనల నవలోకించి [illegible] ఫిరంగులను గుఱిపెట్టుచున్నారు. వెంగళ[illegible] రేకతము సమరభారము వహించియున్నారు. నాయోపినవట్లు పెనంగి వారికి బాసట యయ్యెదను. ఇదియే నాకడసరి ప్రమాణము. మరల నాకీజన్మమున దేవర దర్శనము లభించుట స్వప్నవార్త" యనుచుఁ దన చేతనున్న చంద్రహాసమును ఝళిపించుచు, నడ్డువచ్చినవారలనెల్ల దుత్తునియ లొనరించుచు, చెలికాని వెంకయ్యగారు మహావేగమున నేగి వెంగళరావుగారికి బాసటయై పరాసుపారశీకసైన్యంబులఁ బంచత్వంబునొందించుచుండెను. రంగరాయనృపాలుఁ డావృత్తాంతంబంతయును విని దాసియేడ కుఱ్ఱవానిని చామర్లకోటఁ జేర్చుటయేడ యిదియసంగతమనియును సర్వమునసర్వేశ్వరునాజ్ఞానుసారంబ జరుగుచుండుననియునుదలంచియంతలోవనే మెఱుపుమెఱసినట్లు సమరంబునకుఱికిన వెంకయ్యగారినిఁ

జూచి యాయన పిఱిందునని పోరితంబున కాయితంబై యాయుభయవీరుల కనతిదూరంబున నతిభీకరంబుగ ఘోరంబగు సంగ్రామంబాచరించుచుండెను. అట్టులామహారాజాకొన్న సింగంబు కొదమలేళ్ళపైఁ గలిసిన చందంబున సర్వసంగపరిత్యాగంబొనరించి ప్రాణంబులకుఁ దెగించి శత్రుసేనల మహామారణ మొనరింప నాతనికోర్తలకాఁగలేక శత్రుసైన్యంబులు తమపిక్కబలంబులఁ జూపనాతనిచుట్టును వెల్లడియయ్యెను. నృపాలమౌళి చెల్లాచెదరైన పరబలంబుల నీక్షించుచుఁ దన చేతనున్న పటాకత్తి నానుకొని కొంచెమూరగిలి నిలువఁబడి తన నిశితకృపాణ ధారాహతి గతప్రాణంబులై గుదులుగుదులుగ పడియున్న యేనుఁగుల సంఘంబులను రథంబుల గుంపులను నుష్ట్రసముదాయంబును యశ్వసంచయంబును, తలల ప్రోవులను పావ శకలంబులను, తెగిన ఛత్రంబులను విఱిగిన కేతనంబులను నుగ్గునూచైన నొగలను తెగిపడియుండు కృపాణంబుల విడువని పాణులను విలుంఠితంబులయ్యుఁ గనుబొమముడులువీడని వదనమ్ములను నవలోకించి చింతాకులస్వాంతుఁడై దీర్ఘనిశ్వాసంబొనరించి తన కనతిదూరంబునమహాసంగరంబొనరించుచు బిఱుతివియక యుండఱ కన్నిమూర్తియై తనఖడ్గఖేటకంబులె తనకాధారంబుగ విజృంభించుచున్నప్రియసోదరుఁ డగు వెంగళరాయని యాతనికెలంకున నీడవలె విడువక పోరాడుచున్న వేంకటాద్రియనిఁజూచి తానుగూడ వారికిఁ దోడు పడువాఁడై ముందునకు నాలు గడుగులిడునంతలో

కమున్నాతని కోల్తల కాఁగలేక క్రొలుపులినిఁగన్న లేగలఁగతిఁ బరువిడిన పదాతి పారసీక సైనికులవలన రంగరాయనృపాలుండు సంగరరంగంబున కేతెంచిన చందంబువిని భీకరసంగరరంగంబున జుట్టుముట్టిన సైన్యంబులు పలాయనంబులు కాఁగ నొంటరిగఁ గనంబడుచున్న యాతని నుపలక్షించి లక్ష్యంబు సంధించి పారశీక సేనానియొకండాగ్నేయబాణంబొండు ప్రయోగింప భుగభుగారావంబులతో జ్వాలామయంబై పరతెంచిన యా యాయసగోళం బా నృపాలుని వామపార్శ్వంబున గాఢ నంత నేయాశూరశిఖామణి హా! సోదరా!“చచ్చితిచచ్చితి” యనుచు నేలఁ వ్రాలె. దానిఁగనుఁగొన్న రావువారిసైన్యంబులు హా హా కారంబుల నొనరించుచు నన్యాయంబన్యాయంబని యాక్రందన మొనరించిరి. పరాశుపారసీక సైన్యంబుల బొబ్బిలిరాజు చచ్చెచచ్చెనను నులివు దిగ్మండలంబు చెవుడుపడునట్లొక్కుమ్మడి వెడలెను. వీరాధివీరుఁడగు మహారాజన్యాయ యుద్ధంబున వీరశయనుండగుట చూడఁజాలక మఱుఁగున కేఁగుచున్నాఁడోయన తరణినిజకిరణవారం బుపసంహరించి యపరవారాసి గ్రుంకులిడ నరిగెనోయనునట్లు ప్రొద్దుగ్రుంకెను. అరినృపాలుఁడు హతుఁడయ్యెను. శత్రుసైన్యంబులు పలుచనయ్యెను. వారికాంతామణులు ఘోరంబగురీతి సంఘమరణం బొనరించిరని బుస్సీదొరవారి కిప్పుడే తెలియవచ్చినది. హతశేషులగు జోదు లంగంబులఁబడిన గాయంబులవేదన భరంపడియున్నారు కాన నేటికి సమరము జాలింపుఁడని యాదొర యాజ్ఞాపించు

చున్నాఁడుగాన యుభయబలంబులు నుతమతమశిబిరంబులకరుగుఁడని సేనానులందఱుం దున్నతప్రదేశంబులనుండి ప్రభునాజ్ఞఁ బ్రకటింప సైనికులందఱును మరలిరి. పరాశుపారశీక సైన్యంబులలోఁ బేరుగలవీరులందఱును గూడ పరలోకమున కరిగిరి. వారిసైన్య మిప్పుడు చతుర్థభాగమాత్రమై యున్నది. నాలుగు పాళ్లలో మూఁడుపాళ్ళు వెలమవారి కత్తులపాలు చేయఁబడినది గాని బుస్సీదొర హైదరుజంగు విజయరామరాజు మాత్రము జీవములతో నున్నారు. రావువారిబలంబు నామరూపంబులేకుండ నశించినది. వెంగళరావుగారపారపరాక్రమంబు చూపించి శత్రుసైన్యమున నర్థభాగము తానొక్కఁడె రూపుమాపెను. ఈపెనుపోటున రెండుగఁజీల్పఁబడినతల నట్టి చేరుమాలచేఁ గట్టిగఁగట్టి యొడలినిండఁబడిన గాయములవేదననైనఁ గణనసేయక యుద్ధము నిలుపఁబడునంతవరకును ఘోరముగఁ బోరుసలుపుచు దనకు బాసటయై యవక్రవిక్రమంబు చూపించుచు హాహాకారంబొక్కుమ్మడి బయలువెడలినకతంబేమొకో యని యేమఱియున్నకుతఱి యంతకమున్నతనిచే చేయినరకఁబడిన పారశీకుఁ డొకఁడు మిగిలినకరంబునఁ గృపాణంబుఁబట్టుకొని వెనుకపాటునఁ బొడుచుటచే పోటుతోడన నవనిఁకొరిగి యసువులవిడచిన చెలికాని వెంకయ్యను దిలకించి తోడ్తోన బొడలిన యలుకవలన నాతురకవానితల నొక్క నఱుకున తెగనఱికిగాయంబులనుండి సంతతధారగా రక్తముకారుచుండుటచే నీరసం బధికమగుటవలన నడుగడుగునకుఁ దూ

లుచు స్మృతి కొంచెము తప్పుచుండుటచే గర్తవ్యమేమో పూర్తిగ తెలియఁగకనుండుచున్నతఱి రంగారావు చచ్చె చచ్చెనను ధ్వని యతని చెవులఁబడుటయు ముందువంకఁ గొందఱు పరిజనులొకచో గుమిగూడుటయు జూచి యెటులనో నాలుగంజలలో నటకేగి నేలఁబడియున్న నిజసోదరుని కళేబరము నుపలక్షించి. 'హా యగ్రజా' యని యాతనిపైఁబడి యాయువరాజు మూర్ఛాగతుండయ్యెను. పరిజనులంతట నాతని నాశవంబునుండి తొలఁగఁజేసి శీతలోదకంబు తెప్పించి యాతని మోమునఁ జల్లి కొంతకుత్తుకఁబోసి గాయంబులకు వ్రణపట్టికలనుగట్టి యయ్యెడ నొకవృక్షచ్ఛాయ నాతనికనువగు శయనంబుఁ గల్పించి పరుండఁబెట్టి సృగాలాదిజంతుజాలమువలన నాతనికపాయము గలుగకుండ జీవమున్నంతవరకు గాపాడుట తమవిధియని తలంచి వారాతనివదలక గంటగంటకాతనికి శీతలోదకంబు త్రాగనిచ్చుచుఁ జేతనైన చికిత్సల వనమూలికాసహాయంబున నొనరించుచు నారేయెల్ల నారాజకుమారునిం గనిపెట్టుకొని యుండిరి.

తొమ్మిదవప్రకరణము.

చారులవలన యుద్ధప్రచార మెప్పటికప్పుడె వినుచున్న బుస్సీదొర తనబలమునఁ గలమేటివీరులును తనసైన్యసర్వస్వమును వెలమవారివలన హతులగుట విని మిక్కిలి తక్కువ

సంఖ్యగల బలముగలిగినవారును ఫిరంగులులేనివారును నగు రావువారధికముగ ఫిరంగులను గలిగియున్న నపారములగు పరాసువారిసైన్యముల రూపుమాపఁగలుగుట కెంతయు విస్మితుండై వారిలో నొక్కొక్కవీరుని బలపరాక్రమములు నాఁడొనరించిన యుద్ధకౌశలమును మాటిమాటికిని తలపోయసాగెను. మరియును నంతిపురమునందున్న కాంతామణులు సంఘమరణమొనరించుచున్నారనియుఁ గోటలోనుండి వెడలిన యగ్నిజ్వాలలు వారొనరించిన యగ్నిప్రవేశసమయమున నాయగ్నిగుండమునుండి వెడలినవేయనియును విని యాతఁడెంతయు సంతాపమున మునింగెను. ఆతఁడీతీరున చింతాకులుఁడయ్యున్నతఱిని హైదర్జంగును విజయరామరాజును గొందఱు భటులు నొకబ్రాహ్మణుని మఱియొకబాలుని నాతనికడకుఁ గొనివచ్చిరి. తప్పక తనకోరిక సఫలమైనదని యుప్పొంగుచున్న విజయరామరాజా కుమారుని చూపించి "వీఁడా వెలమతేనికొడుకు శత్రుశేషముండరాదు గాన వీనిఁగూడ వధింపవలెనని నేను విన్నవింప నీహైదర్జంగు నామాటగీటునం బుచ్చి వీనిదేవరసన్నిధికిఁ గొనివచ్చెను. వీఁడు చిఱుతఁడైనను క్రూరబుద్ధిగలవాఁడు దేవరచిత్తమని" నుడివెను. "ఏమి! యీతఁడు బొబ్బిలిరాజసుతుఁడా మీకెటుల చిక్కెనా" డని యాకుఱ్ఱవానిఁ దనయంకతలమునఁ గూర్చుండబెట్టుకొని యత్యంతసుందరమగు నాబాలుని ముఖారవిందము నీక్షించినంత మాత్రమున మహారాజసుతుఁడంత పసితనముననె తలిదం

డుబ్రిలబోసిగొనిఁ జెందవలసిన వాడాయెను గదయనుచు పుత్త్ర
లికము జెందమ్మనకరిగిన కతమ్మున కనుగొలుకుల వెడలసాగిన
నశ్రుబిందువుల దుడుచుకొనుచు దయామతియగు నాదొర
పారశీకవీయనడిగెను. స్వామీ అంతిపురములోని స్త్రీలంద
ఱును వెలమవారు జయము నొందిరని నిశ్చయించి మనవలన
తమకవమానము కలుగునని శంకించి ప్రాణంబులదొరుగ
నిశ్చయించి విశాలమగుగుండము నొనరించి దానియందగ్ని
జ్వాలనంబొనరించి తమకాయంబులఁ దృణప్రాయంబుగ నాహుత
వహున కాహుతినొనరించిరి. మహారాణి తనమరణసమయం
బున నీపనివాని తనదాసికర్పించి వీనినెట్లైన చామర్లకోట
లోనున్న తనసోదరికడ కనుపవలెనని కోరెనఁట. ఆదాసితా నా
యొడబాసి యీబాలుని వారిపురోహితుఁడగు నీబ్రాహ్మణుని
కడకుఁ గొనిపోయి యీకార్యంబు మీవలనగాని కొనసాగ
దని యాతని వేడుకొనఁగ నాతఁడీరాసుతునకు బ్రాహ్మణవే
షమువేసి తనమేనల్లుఁడని చెప్పుచు మెల్లమెల్లగ ఘోరాలన
న్నిటిని దాటివచ్చెనంతట నీవిజయరామరాజట నుండుటచే
నచటి ఘాతావారలకీబ్రాహ్మణునకు జరుగుచున్న సంభాషణ
మాలకించి వీరతేజోవిలసితుఁడగు నీబాలుఁడు బ్రాహ్మణుఁడు
కాడని నిశ్చయించి వారిని నిర్బంధించి నాకడకుఁగొనితెచ్చెను.
పిమ్మట సాహుకారుఁడు నిజమెఱింగించి పసివానిరక్షింపుడని
కోరెనిదియ సమాచారమని హైదరుజంగు విన్నపము చేసెను.
తనచేతిరుమాలుచే నాబాలునినొసటను శరీరమునను న్న విభూ

తినిదుడిచి బుస్సీదొర వానికుచితవస్త్రములఁ దొడిగించి పరీ
క్షించిచూచి తప్పక రాకుమారుఁడేయని నిశ్చయించెను.
"ఈతఁడు వయసున బాలుఁడైనను శూరధర్మమునఁ బెద్దవా
రలకైనఁ దీసిపోఁడుసుఁడీ" యని విజయరామరాజు నుడు
వుటచే బుస్సీ యీబాలునిజూచి "మీతండ్రిగా రెక్కడ
నున్నార"ని యడుగగ "లాజుతులకకు లంచమిత్తే దొలగాలు
చాయేబులు యుద్దానికొత్తే మాబాబయ్యగాలు మాబుల్లిబా
బయ్యగాలు వాల్లతో యుద్దానికెల్లారంశీ." "ఏ రాజు" "విజయ
లామలాజు" "ఆతఁడెచటనున్నాడు" అలుగో "నీవెటుతెలుఁ
గుదువు" మాగుఱువుగాలు చూపించాలు "ఏదొరయుద్ధ
మునకువచ్చెను" "బూచీదొల" "ఆతఁడేఁడీ" "నీవేకాఁబోలు
నేనెలుగ" "తురకయెవరు" "హైదలుజంగు" "నీకీసంగతుల
న్నియు నెటుల తెలిసినవి" "మాయమ్మవాల్లందలితోటి చెప్ప
తూంతేనే నాలమ్మకొలమీద కూచోసివిన్నాను" "రాజునకు
మీమీఁదపగయేమి" "మాబాబయ్యగాలతన్ని చాలామా
తులు యుద్ధంలో ఓడించాలు గనుక మాబాబయ్యగాలిని
గెలవలేక యీలాగుమామీద అబద్దాలుఅన్ని చెప్పి దొల
గాలిని తీచుకొచ్చాదు" యీరీతిగా నాబుడుతఁడు పలుకుచుండ
నంతకుమున్నె బుస్సీదొర యాజ్ఞాపించిన చందమున పరిజనుఁ
డొకండు కొన్నిఫలంబు లొకపళ్ళెరంబునను మఱికొన్ని యా
యుధంబుల నొకపళ్లెరంబునను నిడుకొని యాకుమారుని చేరువ
నిడఁగ నాతఁడా ఫలములనంటక నాయుధముల పళ్ళెరంబునఁ

గల పై జారునందుకొని యాఁడుకఱచుచు నారాజుపై కిదుముకొఁబోయెను. దానిఁగని దొరవానివారించి యాయుధమును తిరిగి తీసికొని కొన్నిఫలములఁ దిననిచ్చి బుజ్జగించి పరిజనునికప్పగించి వాని నాబ్రాహ్మణునిగూడ నుచితగతి వారియాచారమునకు భంగమురాని చందమున నారయుచు వారుకోరిన యాహారపదార్థంబులను ఫలంబులను దుగ్ధంబుల నొసఁగుచుండవలెనని యాజ్ఞాపించెను. వారిరువురా పరిజనునితో లోనికిఁ బోయిన మఱికొంతసేపటికే రంగారావుగారి వధాప్రకారము వారికెఱుంగవచ్చుటచే బుస్సీదొర దీనవదనుఁడై సంగరంబు నిలుపుసేయ నియమించి, హైదరుజంగునకును రాజునకును సెలవొసంగి పంపెను. కాని యాదిఱుతని నోటవెడలిన నిష్కపటవాక్యంబులు విన్నదిమొదలుగ నాతనిమానసంబు చేయిసెట్టి కలఁచినట్లు కలవరపడసాగెను. విజయరామరాజు మమ్ముమోసపుచ్చెనని యాతఁడొనరించిన కుట్రనునేను గ్రహింపలేకపోయితిని. గోరుందొర వ్రాసిసలేఖ యదార్థమేగాని యందలి యంశముల పరస్పరాసందర్భస్థితినిబట్టి తాను దానిని విశ్వసింపలేకపోయితిని నావలెనే హైదర్జంగుగూడ మోసము పాలయ్యెనేగాని యాతఁడెట్టిదోసము నెఱుంగడు మాసైన్యములఁ బంపు నాశము మాత్రమే సందిగ్ధముగ నున్నది. రావువారుమేమేమియు నెఱుంగమనుచున్నారు దీనికూడ తనపగదీర్చుకొనఁదగు నుపాయమనియాతఁడేచేసియుండవచ్చును. బొబ్బిలివారి యరణ్యమున నాఘాతుకము జరుగు

టచే వారేచేసిరని నేనునమ్మితిని. ఇంతకును విధివిధానమిట్లున్నది. వారికిట్టిచావును మాకిట్టియపఖ్యాతియును రావలసియుండఁగ నెవరుతప్పింపఁగలరు. ఆహా! వారిస్త్రీలుగూడ నెంతసాహసురాండ్రు! నిజముగా వీరవంశమన్న బొబ్బిలివారిదే వీరవంశమని యాతఁడనుకొనుచు నట్టులేశయ్యపై నొఱిగి నిద్రావశుఁడయ్యెను. షారాజవానులాతని గుడారముచుట్టును కాపుఁగాయుచుండిరి.

పదియవప్రకరణము.

రాజాముకోటలోనున్నతాండ్రపాపయ్యగారికీయుదంతమేమియును తెలియదయ్యెను. వైరులేక్షణమున కోటపైఁబడుదురోయని యాతఁడాకోటను బలపఱచుచుండెను. కాని వైరులజాడయే కనఁబడలేదు. శాత్రవబలంబు లెంత దూరముననున్నవో చూచిరండని పంపినచారులు కొన్నిమజిలీలవరకును బోయి సేనలడవిమార్గమున జనెనని తెలిసికొని యాయుదంత మతిరయంబునవచ్చి పాపారాయునికి విన్నవించిరి. అన్నన్నా చెడితిమి. చెడితిమి. కటకటా పాపియగు నారాజు నేనిందుంటుట యెఱింగి యిదియే యదనని తలంచి నన్ను వంచించి మాఱుదారిని వారినాబొబ్బిలికి గొనిపోయెను. పాపమావెలమవారీ బలంబులింత శీఘ్రంబుగ వచ్చునని యెఱుం

గరుగాన నపహ్రిసుత్తులై యుండరు. తప్పక చేటుబుట్టెను. నేనిప్పుడేమి చేయఁగలను. విధిబలముగూడ శాత్రవుని కనుకూలంబుగ నున్నట్లేయున్నది. వానిపన్నుగడలన్నియును కొనసాఁగుచున్నవి. అయ్యో యీపాటికాకోటకే పాటువాటిల్లునో గదా నేనెట్టిదుర్వార్త విననైయున్నానోగదా. హాదైవమా! నేఁడేమోకాని నాకన్నియు నశుభశకునములే యగుచున్నవి. కానిమ్ము కానున్నది కాకమానదు. నేనట్లైన నిప్పుడే యటకుఁ బోవలయును; నాపాపిష్టికన్నులు దేనినిచూడవలసి యున్నవో దానిని చూచెదనుగాక" యని యాతఁడెంతయు నాందోళనంబు నొంది తానేమి చేయుటకును కాలుచేయాడక తనకత్యంతమును నమ్మఁదగినవారలగు నిరువురుపరిజనులను వెంటఁగొనియాతఁడతిదీర్ఘప్రయాణంబులాచరించి జాము రాత్రి యగుసరికి బొబ్బిలిసమీపమునకు వచ్చెను. వెలమవారి బలంబులన్నియు రూపుమాయుటచే పరాసువారి సైన్యంబుల ఘారాలలోనివారు జాగరూకతతో నుండరైరిగాన వారు మువ్వరును మందగమనంబుల పురమధ్యంబు చేరుకొనిరి. శరత్కాలచంద్రుఁడు గగనమధ్యభాగసమీపవర్తియై చంద్రికల వెదచల్లుచుండెను. అస్థిరంబులగు నస్థిపంజరంబులవీడి చనినజీవరాసులాకసంబుచేరి తొంటియభిమానవిశేషంబున నంధుంసి తమతమ కళేబరంబులఁ జూచుచున్నవో యనునట్లు తారకాగణంబు రాజిల్లుచుండెను. పొలికలని మధ్యభాగంబునకుఁజేరిన యారణశూరుఁడు గుములుగబడియున్న యుభయ

సేనల వీరులనుదిలకించి తానుదలంచినదంతయును జరిగిపోయినదని నిశ్చయించుకొనెను. కోట్లకొలంది కళేబరంబులందుఁ గలవుగాని యాతనికిదమిదమని చెప్పఁజాలు వారొక్కరును లేరు గదా. ఆతఁడట్టులీశవముల కుప్పలమధ్యనుండి దారిఁజేసుకొనుచు మెల్లనసింహద్వారముదాటికోటలోనికేగి కోటయంతయును కలయఁదిరిగెను. కాని యెందునను జీవయుతులగు నరులుకానరైరి. వందలకొలంది స్త్రీలనాహుతిఁగొన్న యగ్నిహోత్రుఁడుమాత్రము తానంతఃపురి యంశికమునంతయుఁదనప్రకాశముచే వెలిగించుచుండెను. సగముసగము కాలుచున్న యంగకంబులం దామంటలమధ్య కనంబడుచుండెను. దానిఁగని కాంతాజనంబుల మానుషంబు శంకించి యగ్నిప్రవేశమునసువులవీడిరని యొకరుచెప్పకయే యాతఁడు గ్రహించెను. ఆతనికప్పుడే తనయుప్పయప్పరముపదమునకరిగినదని పొడకట్టి యాతనిధైర్యమంతయు నీరైపోయినది. "హా! పతివ్రతాశిరోమణీ! హాసుహారాణీ! మల్లమ్మదేవి హాసోదరీమణీ! నేనుబ్రతికియుండఁగనే నీకొరులవలన నవమానంబు గలుగునని వెరచి వీరపత్నియగు నీవుదారుణంబగు నగ్నిహోత్రునకాహుతివైతివా తల్లీ" యని కొంతసేపువిలపించి నేనిటనెంతసేపు రోదనముచేసినను వినువారెవరు? మరల నేనీజన్మమున నాసోదరినిఁ జూడలేనుగదాయని నిశ్చయించియిటనుండి గదలివచ్చి చెట్టునీడ వెంగళరావును పరుండబెట్టియాతని చుట్టును జేరియుపచారములనొనరించుచున్న పరిజనులఁజూచి

మెల్లనవారిని సమీపించి "మీరిటనేమిచేయుచున్నార"నియడిగెను. చిరపరిచితమగు నాతనికంఠధ్వని గుఱుతించి వారందఱాతని పాదములపైఁబడి "స్వామీ! దయచేసితిరా మీరుండిన మాకును మాకోటకీగతి పట్టకపోవునుజుడీ. అయ్యో! అంతయు నైపోయినది. కొనప్రాణములతో నడుగో వెంగళరావుగారొక్కరే మిగిలియున్నారు. కాని మనతో మాటలాడుస్థితిలో నైన లేరు. దైవమీకోటకీగతి వ్రాసినాడు. నేటియుదయముననే మనకపజయముతప్పదని మహారాజు నిశ్చయించెను. నేడే యంతిపురిలోనున్న మహారాణిగారు మున్నగు కాంతలందఱు తమనిండుప్రాణముల నగ్నిహోత్రున కర్పించిరి నేడుప్రొద్దుగ్రుంకుతఱినే మహారాజు మహాసంగ్రామ మొనరించి రణస్థలి నొఱిగినాడు. మహాప్రభూ! మాకేఁకమీరేగతి. యని వారందఱు రోదనధ్వనులితరులువిందురేమో యనుసందియములతో హీనస్వరంబున నేడ్చుచు సర్వంబువిన్నవించిరి. పాపయ్యగారు పెదవులుతడఁబడ కన్నీళ్ళుజడిగొని కారుచుండ మెల్లన వెంగళరావుగారిదరిఁజేరి; వెంగళరావుగారు! నేను పాపయ్యను నొక్కసారి కనులువిప్పి చూడరాయని చెవి యొద్దనరువగ నాతడపరాజితి సోకినవానిపోల్కె కనులువిప్పి చూచి కన్నీరుగార్చుచునేమో చెప్పఁదలఁచి చెప్పఁజాలని వానిచందంబున పెదవులుగదలుప నదియెయ్యదనని కొంత శీతలోదకంబతనికిఁ ద్రావనిచ్చిరి. పిమ్మట కొంతసేపటికాతఁడు "అయ్యా! పాపయ్యగారు. మావార్త మీకందినదిగాదు.

అన్నగారస్తమించిరని వినుటయేగాని యాయనపైనఁ బడియేడ్చుటకైన నోచుకొనలేదు. మనవారందఱునుకీర్తిశేషులైరి. వైరులలో బుస్సీ హైదరుజంగు విజయరామరాజు లింకను బ్రదికియేయున్నారు. మిత్రుమాదిరిని నాపనిసరి. నేనింక నేమియుఁజేయఁజాలను" అని నుడివి కనులమూసుకొనెను. అతనిచెంతఁగూర్చుండి కొంతసేపేడ్చి పరిజనులరంగారావుగారు పడియున్న తావడిగియటకేగి "మహారాజా నేనుబ్రతికి యుండఁగ మీకింతగతిపట్టినదినన్నా రాజాముకోటకుఁబంపవలదని నేనెంతబ్రతిమాలిన నామొఱవినరైతిరిగదా. నేనుగూడ మీసన్నిధినుండిన చేతనైనంత చేసి మీఋణము తీర్చుకొనగలిగియుందునుగదా" నేనిట్లింతయేడ్చిన నేమిలాభము. తెల్లవారకమునుపే నాకర్తవ్యమును తీర్చుకొనవలయును. దీనికంతకును మూలకారణము విజయరామరాజు, నిరపరాధులైన మల్లమ్మ రంగరావులనన్యాయంబుగ చంపించెను. నేనులేనితఱి నారసి దొంగదారిని పట్టణమునుచేరి యింతఘోరమొనరించినాడు కానిమ్మెట్టులైన నాకుటిలునివధించి వానిరక్తముచే నాయప్పకును బావకును దర్పణంబులొసరించి నాఋణముఁ దీర్చుకొనవలయును ఇదియెటులసాధ్యమో నేనెఱుగఁజాలకున్నాను నేనిప్పుడేకాకిని. వైరులాబలాన్వితులై యున్నారు. నేనొంటరిగ వారినెదిరించిన వారిఫిరంగుల బారిఁబడిచచ్చుటయేగాని నాయభిమతం బీడేర్పఁజాలను. కాన నేనిప్పుడెటులనైన నావగతుని వధింపనుపాయంబు విచారింపవలయును నేనటుల

చేసిన పాపముని నేను శంకింపఁబనిలేదు. మహాపుణ్యాత్ములగు
రంగరాయ మల్లమ్మలఁ జంపినపరమపాపి నెట్లుచంపినను పాపము
లేదు. తొల్లి శ్రీరామచంద్రుఁడు వాలిని పొంచిపారిగొ
నెను. గాండీవియంతవాఁడు శిఖండిని ముందుంచుకొని గంగా
నందనునిఁ బోరిగొనెను. ధర్మరాజు గురువధార్థ మసత్యమా
డెనుగాన నేనుగూడ నిప్పుడు కపటవేషంబున నేని యీపాపా
త్మునిఁ బిలుకుమార్చెద" నని నాతఁడచటనుండి కదలిపో
యెను. విజయరామరాజు తనశిబిరంబున నిదురించుచుండెను.
అనుచరుఁడొక్కఁడు గుడారము గుమ్మమువద్దఁ గునికిపాట్లుపడు
చుండెను. కొందఱు భటులు ప్రథమద్వారంబుకడ నిలువఁ
బడి నిద్రఁబోవుచుండిరి. ముగ్గురంతఃపుర పరిచారకులు ద్వార
మును సమీపించిరి. "ఎవరుమీరు" "మేమంతఃపుర పరిచా
రకులము" ఎచటనుండి మీరాక?" "విజయనగరమునుండి
ఎందులకు?" "మహారాణియొసంగిన లేఖను మహారాజున
కొసంగుటకు" "మా చేతికిమ్ము మేముగొనిపోయెదము" "దానిని
తరులకియ్యక స్వయముగ రాజునకొసంగునది యని రాణి
యాజ్ఞ" "నిజమేనా" "మేము రాజుగారి కపరిచితులముగాము"
"మంచిది లోనికిపొండు" అని యిటులు ఘారాజవానులకును
పరిజనులకును ప్రసంగము జరిగినయనంతరము పరిజనులులోని
కేగిరి. పరిజనులెవ్వరో మాచదువరుల కీపాటికిగోచరము కాక
పోదు. వీరు పాపయ్యగారును నాతనితోవచ్చిన పురుషులిద్దఱును
వారులోనికేగిన వెంటనే తనకత్తికి పాపయ్య యచటనునికి

పాట్లుపడుచున్న పరిచారకునెఱచేసి తానొంటరిగ లోనికిఁ
బోయి "పులిపులి" యని యఱచెను. పులిపులియని కేకవిని
యంతనే రాజు త్రుళ్ళిపడి లేచిపోవునంతలో పాపయ్య యాతని
వక్షస్థలంబుపై నెక్కికూర్చుండి "తులువా తాండ్రపాపయ్య
పులినీయసువు లపహరింపవచ్చినది. నేనుకోటలో లేనితరి
దొంగదారిఁబట్టి తురకలపాదముంబట్టి వెంటబెట్టుకొనివచ్చి
కోటగొట్టి మావారినందఱను పొట్టబెట్టుకుని కులుకఁదలఁ
చితివా! కోటగొట్టిన నీతల తాండ్రపాపయ్య కొట్టకుండునా.
అన్యాయమునకొడిగట్టిన నిన్ను దైవము నెత్తిఁ గొట్టకుండునా.
చావుము. చావుము. బొబ్బిలిరాజ్యమేలఁదలఁచితివా. బొబ్బిలి
రాజ్యమునుగాదు. స్మశానరాజ్యము నేలుమని పలుకుచు
నొక్కొక్కపలుకున కొక్కొక్క నఱుకు నఱుకుచు నాతని చిత్ర
వధగావించి లేచియావలకువచ్చునంతలో కలకలము బలపై
నలుప్రక్కలనుండి సైనికులాడేరా చుట్టును మూఁగుచుండిరా
సంక్షోభమును విని హైదరుజంగు ప్రక్కలోనున్న ఖడ్గమును చేఁ
బూని "ఏమిఏమి" యనియడుగుచు వచ్చునంతలో "పాపయ్య-
పాపయ్య రాజును జంపె హైదరుజంగు సాహెబుగారు తొలఁ
గుఁడు తొలఁగుఁడను ధ్వనులు తనమానసంబును కలుగుడు
పెట్టనాతఁడు రాజుగుడారము నెదుట విభ్రాంతితో నిలువఁ
బడునంతలో హైదరజంగను మాట తన చెవినిఁ బడఁగా నే పాపయ్య
రాజుడేరాలోనుండి యొక్కుమ్మడి యావలకు లంఘించి తన
కైజారుతో నొక్కపోటుపొడిచి యాతురుష్కుని విగతజీవునిగా

వించి తానును పరజనులిరువురు నచటమూగిన సైనికులనెల్ల వీనుఁగు పెంటలఁ గావించిరి. కాని వాకిటసైనికుల యట్టహాసంబులును "ఫిరంగులు ఫిరంగులు" "తుపాకులు తుపాకులను" ధ్వనులును విననచ్చుటచే నిఁక నాలసించిన తానరాతులచేతఁ బడవలసివచ్చుననియును తానుజీవించియున్న ఫలమేమియును లేదనియును దివసపంచకంబునకు ముందు వైవాహికోత్సవంబులనొప్పారుకోట నేఁడు భూతభేతాళఢాకినీ నివాసయోగ్యంబయ్యెననియును వెంగళరావీపాటి గతప్రాణుఁడగుననియును రంగారావుగారును మల్లమ్మయును నిదివఱకే పరలోకగతులైరనియును తనకీలోకంబుతోఁ బ్రయోజనమేమియును లేదనియును నిశ్చయించి తనహృదయంబున సీతారామచంద్రమూర్తిపాదపద్మములఁ గీలించి ముకుళీకృతనేత్రపద్ముఁడై సర్వసమర్పణంబుగతన్నాసర్వేశ్వరున కర్పించినిజకరాసిచేఁ దనప్రాణంబులు గోల్పోయెను. పేరిజనులుగూడ నాతనినే యనుకరించిరి. సర్వసంహార మింతటితో నంతమైనది.

పదునొకొండవప్రకరణము.

అదుగో అశ్వత్థామ గొంతుకలుకోయుచున్నాడు. అర్థరాత్రిమున శిబిరమున చొరఁబడినాఁడు. ముగ్గురువీరులు. బలములనన్నిటిని నలిపివేయుచున్నారు. గొంతుకకోఁతలు.

సౌప్తికపర్వపుకథ. లెండు. లెండు. అదుగో. ఇదుగో. వెనుక గుడారములలో మన ప్రక్కడేరాలలో" ఎవరు? ఎవరు! అశ్వత్థామయేమిటి "ఎవరా. అశ్వత్థామ పాండవులనువలెను తాండ్రపాపయ్య మనబలములను కడతేర్చినాడు. వచ్చుచున్నాడు. వచ్చుచున్నాఁడు." నిజమే. నిజమే. విజయరామరాజును జంపినాడు. హైదరుజంగును వధించినాడు. కారుదిచ్చువతెత్తుకొనివచ్చుచున్నాఁడ"ను ధ్వనులొక్కపెట్టుశిబిరమంతయుఁ జెలరేఁగుటచేత ప్రజలందఱల్లకల్లోలమైరి తామెటు బోవుచున్నారో తాండ్రపాపయ్యయెందున్నాడో యెటువచ్చుచున్నాడో తెలియక యెవరిమట్టునకువారే యాతఁడుతమపైఁ బడవచ్చుచున్నాడనుకొని యూరకయటునిటు పరుగెత్తుచుండిరి కనపడినమానవుఁడెల్ల పాపయ్యయని భ్రమసి కెవ్వున కేక వేసి కొందఱుకిందఁబడుచుండిరి. కొందఱుకొయ్యబారుచుండిరి. కొందఱుగడగడ వడఁకుచుండిరి. కొందఱుసగముసగము కట్టుకొనినబట్టలతో నొడలు తెలియక పరుగులిడుచుండిరి. ఇట్లల్లకల్లోలముగనుండఁగ హతశేషులగు సైన్యాధిపతులుబుస్సీదొరవారి గుడారముకడఁగూడియాయుధపాణులై కలవరమడగించి నెమ్మదినెలకొల్ప నలుకెలంకులబయలుదేరిరి. వారుప్రజలభయము నడగించిరి. శత్రుసైన్యంబుల జాడ యెందునుకానరాదయ్యెను. బుస్సీదొర మితపరివారసహితుఁడై విజయరామరాజు హైదరజంగుల గుడారముల జంకకరిగి.యచటకాయములనిండ గాయములుపడి బాధపడు

చున్న సైనికులవలన జరిగినదంతయు వినిలోనికేగిచచ్చిపడి
యున్న పాపయ్య హైదరుజంగు విజయరామరాజులయు సైని
కులయు కళేబరంబులఁజూచి పాపయ్య పరాక్రమంబునకు
మెచ్చితలయూఁచి "పాపపుణ్యముల భగవంతుఁడే విమర్శించు
ననుటకిదియే తార్కాణ"మని తనలోననుకొని యటనుండి
కదలి కదనరంగమంతయుఁ దిలకింపుచు రానురానచట పరిజన
పరివేష్టితుఁడై పడియున్న వెంగళరాయుఁడగుపడ నతనిసమీ
పించి పరిజనులభయపడవలదని యనునయించి యాతనిగాయ
ములను శరీరస్థితినిబరీక్షించి పల్లకిపైనెక్కించి తనశిబిరంబున
కంపి యాతనికిఁదగిన చికిత్సచేయ ఫరాసువైద్యశేఖరుల నియ
మించెను మృతియునందందుపడియున్న రంగరాయునితక్కిన
వీరులను స్వబలప్రధానులను గూడవిలోకించి వారికందఱకును
గహనఖననాదికార్యంబుల నొనరింపనాజ్ఞయిడి హతశేషులగు
సైనికులను దోడ్కొనిరాజాముకోటకుఁబోయి యచటవిడి
సెను. క్రమక్రమంబుగా భగవదనుగ్రహంబున వెంగళ
రాయుని కారోగ్యముకలుగుటకు సంతసించియుండుదుఁ గల
వెలమవారికి లేఖలనంపి వారలరప్పించి వెంగళరావు పరిపూర్ణా
రోగ్యమును బడసినయనంతరము జరిగినదంతయు నెఱింగించి
తనచెంతనున్న రాజకుమారునాతని కప్పగించిసర్వరాజ్యంబున
కాతనిరాజసంరక్షకునిగ నియమించి.విజయనగరరాజ్యంబును
చెన్నుగఁబరిపాలింప ప్రధానునికాజ్ఞాపించి తనసైన్యంబులతో
నాతఁడునిజరాజధానికి వెడలిపోయెను. పిమ్మటఁదినదినప్రవర్ధ

మానుఁడై యాకుమారశేఖరుఁడు రాజ్యార్హుఁడగువఱకు సర్వ
భంగిఁబిన్నతండ్రి యగునావెంగళరావుగారా రాజ్యమును
బరిపాలనమొనరించి యనంతరమా రాకుమారునికిఁ బట్టాభి
షేకమొనరించిరి. మహాభయంకరమరణముల కాకరమైన
దగు నాకోటనువిడచి వేఱొకచోట రాజభవనంబులు
మఱల నిర్మింపబడినవి. ఈవీరవంశమువారలే నేటికినిమహా
రాజ బిరుదాంకితులై దొరతనమువారివలన పెన్కుమన్న
నలఁబడయుచు నీరాజ్యమునుఁ బరిపాలించుచున్నవారు.
ఈమహావీరులచరిత్రము పాటగను పద్యకావ్యముగను నాటక
ముగనుగూడ నిదివఱకు పెక్కండ్రుచే వ్రాయఁబడినది.

ఈమహావీరుల చరిత్రమంతయును పాటగాఁబాడఁబడి
యాబాలవృద్ధులచే నాదరింపఁబడుచున్నది.

3134

END OF
TITLE